

సామాన్యుడి ఆయుధం

# ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక



ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 268 పేజీలు: 8 ఆదివారం 9 -2-2025 వెల: 5/రూ -



## విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606


# ఢిల్లీ కోట చిక్కింది!

## 27 ఏళ్ల తర్వాత హస్తినలో బీజేపీకి అధికారం

## అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌పై ఘనవిజయం

27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత హస్తిన అసెంబ్లీపై కాషాయ జెండా ఎగిరింది. దేశ రాజధానిలో పదేళ్లుగా కంట్లో నలుసుగా, కొరకరాని కొయ్యగా మారిన ఆమ్ ఆద్మీ పార్టీని బీజేపీ ఎట్టకేలకు చిత్తు చేసింది. ఆ పార్టీ చేతిలో రెండు వరుస పరాభవాల అనంతరం ముచ్చటగా మూడో ప్రయత్నంలో ఘనవిజయం సాధించింది. సరిగ్గా పోలింగ్‌కు ముందు మోదీ సర్కారు గురిచూసి సంధించిన ఆదాయపన్ను మినహాయింపు పరిమితి పెంపు అస్త్రం బీజేపీ పాలిట రామబాణంలా పని చేసింది.

కేజ్రీవాల్‌పై అవినీతి మరకలు, పదేళ్ల పాలన నేపథ్యంలో ఆప్‌పై ప్రభుత్వ వ్యతిరేకత అందుకు తోడయ్యాయి. దాంతో శనివారం వెల్లడైన ఫలితాల్లో బీజేపీ ఏకంగా మూడింట రెండొంతుల మెజారిటీ సాధించింది. 70 అసెంబ్లీ స్థానాలకు గాను 48 స్థానాలను బీజేపీ కైవసం చేసుకోగా ఆప్ 22 సీట్లకు పరిమితమైంది. మెజారిటీ మార్కుకు 14 స్థానాల దూరంలో నిలిచి తన పుట్టినిగడ్డ అయిన ఢిల్లీలో తొలిసారి ఓటమిని రుచిచూసింది.



- ఓటమి పాలైన కేజ్రీవాల్, సిసోడియా
- కనాకష్టంగా గట్టెక్కిన సీఎం ఆతిషి
- ముగ్గురు మినహా మంత్రులందరికీ ఓటమే
- వరుసగా మూడోసారీ సున్నా చుట్టిన కాంగ్రెస్
- అయినా ఆప్ కొంప ముంచిన హస్తం పార్టీ
- 14 చోట్ల బీజేపీ మెజారిటీ కంటే ఎక్కువ ఓట్లు
- ఆప్ ఓడింది కూడా సరిగ్గా 14 సీట్ల తేడాతోనే

న్యూఢిల్లీ: కాంగ్రెస్‌తో పొత్తు వద్దనుకోవడం ఆప్ భాగ్యరేఖలనే పూర్తిగా తలకిందులు చేసింది. ఎందుకంటే 14 అసెంబ్లీ స్థానాల్లో ఆప్‌పై బీజేపీ అభ్యర్థులు సాధించిన మెజారిటీ కంటే కాంగ్రెస్ అభ్యర్థులకు ఎక్కువ ఓట్లు రావడం విశేషం. స్వయానా ఆప్ సారథి కేజ్రీవాల్ కూడా న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఆయన పరాభవానికీ కాంగ్రెసే కారణంగా నిలిచింది. అక్కడ బీజేపీ అభ్యర్థి పర్వేశ్ వర్మ మెజారిటీ కంటే కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్‌కు ఎక్కువ ఓట్లొచ్చాయి. అలా కాంగ్రెస్‌తో కటీఫ్ నిర్ణయం కేజ్రీవాల్‌తో పాటు మొత్తంగా ఆప్ పుట్టినే ముంచేసింది.

2లో






## ఐటీ ఊరటే.. గేమ్ ఛేంజర్

బీజేపీకి ప్రధానంగా లాభించింది అదే

ఆ పార్టీవైపు మొగ్గిన వేతన జీవులు

మధ్యతరగతి, పూర్వాంచల్ ఓటర్ల అండ

2లో



## ఢిల్లీ కొత్త సీఎం ఎవరు?

### రేసులో పర్వేశ్ వర్మ ముందంజ!

ఢిల్లీ, ఫిబ్రవరి 8: 27 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీ అత్యధిక సీట్లు గెలిచి అధికారాన్ని కైవసం చేసుకున్నది. దీంతో తదుపరి సీఎం ఎవరనే దానిపై ఇప్పుడు చర్చ జోరందుకున్నది. కమలం పార్టీ అధికారికంగా సీఎం పేరు ప్రకటించనప్పటికీ, ఈ రేసులో ముందంజలో ఉన్న పలువురి పేర్లు ఇప్పటికే రాజకీయ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి.

పర్వేశ్ వర్మ: ఈయన ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు.



2లో

## మరో ట్రంప్ ఉత్తర్వుకు చుక్కెదురు

### యూఎస్ఎయిడ్ ఉద్యోగుల తొలగింపు ఉత్తర్వును నిలుపుదలచేసిన జడ్జి

వాషింగ్టన్: అధికారంలోకి వచ్చినప్పట్నుంచీ డజన్లకొద్దీ కార్యనిర్వాహక ఉత్తర్వులిస్తూ అన్ని దేశాలను కలవరపరుస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరో న్యాయస్థానం మొట్టికాయ వేసింది. వలస వచ్చిన వాళ్లకు పిల్లలు పుడితే వారికి దక్కే జన్మతః పౌరసత్వ హోదాను రద్దుచేస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వులు ఇచ్చిన ట్రంప్‌ను ఇప్పుడు అమెరికా

## అన్ని సీట్లూ గెలవాలి: కిషన్‌రెడ్డి

### మూడు ఎమ్మెల్సీ స్థానాలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం మూడు (రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్) సీట్లనూ గెలుచుకుని సత్తా చాటాలని బీజేపీ తీర్మానించింది. ఈ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ఎన్నికల వ్యూహం, ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకోసం వెంటనే రంగంలో దిగాలని నిర్ణయించింది. కేంద్రమంత్రులు, ఎంపీస్థాయి నేతలు మొదలుకుని కిందిస్థాయి కార్యకర్త వరకు పూర్తిగా ఈ ఎన్నికలపై దృష్టి కేంద్రీకరించి, అనుకున్న ఫలితాలను సాధించాలని

2లో

### 10న చంద్రబాబు అధ్యక్షతన

## బ్యాంకర్ల సమావేశం

### విజన్ డాక్యుమెంట్ తదితర అంశాలపై చర్చ

**అమరావతి:** ఏపీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందించి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఈ నెల 10వ తేదీన సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరుగనున్నది. 229, 230 వ బ్యాంకర్ల సమావేశాలను ఒకేసారి నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



## మూడోసారీ 'సున్నా'!

ఢిల్లీ ఎన్నికల్లో పూర్తిగా చతికిలపడ్డ కాంగ్రెస్ పార్టీ

హామీల వర్షం కురిపించినా లెక్కచేయని ఓటర్లు



2లో

## రూ.32,024 కోట్లు వెంటనే ఇవ్వండి: భట్టి విక్రమార్క

ఢిల్లీలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు జ్ఞాపికను ఇస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

- వివిధ పథకాలు, గ్రాంట్ల కింద రాష్ట్రానికి ఈ నిధులు రావాల్సి ఉంది
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలకు భట్టి విక్రమార్క వినతిపత్రం
- ఏపీ నుంచి రావాల్సిన బకాయిలనూ ఇప్పించాలని విజ్ఞప్తి

## ఢిల్లీ కొత్త సీఎం ఎవరు?

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత ప్రతిష్టాత్మకమైన న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో మాజీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై వర్మ గెలుపొందడం విశేషం. ఇది ఆయనకు కలిసొచ్చే అంశం.రమేశ్ బిధూరి: ఈయన మాజీ ఎంపీ. గుజ్జర్ సామాజికవర్గానికి చెందిన ముఖ్య నాయకుడు. ఢిల్లీ సీఎం ఆతిశీపై పోటీ చేశారు. రమేశ్ ఢిల్లీ బీజేపీలో కీలక నాయకుడిగా కొనసాగుతున్నారు.బన్సూరి స్వరాజ్: విదేశీ వ్యవహారాల మాజీ మంత్రి, దివంగత సుష్మా స్వరాజ్ కుమార్తె బన్సూరి స్వరాజ్. న్యూఢిల్లీ నుంచి మొదటిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. అతి తక్కువ కాలంలోనే ఢిల్లీ బీజేపీలో గుర్తింపు పొందారు.స్మృతి ఇరానీ: ఒకప్పటి బీజేపీ ముఖ్య లీడర్లలో స్మృతి ఇరానీ ఒకరు. కానీ, గత లోక్‌సభ ఎన్నికల్లో ఓడిన తర్వాత ఆమె తెరమరుగయ్యారు. ఇప్పుడు సీఎం రేసులో ఆమె కూడా ఉన్నట్టు సమాచారం.

## ఐటీ ఊరటే.. గేమ్ ఛేంజర్

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయంలో మోదీ సర్కారు తాజా బడ్జెట్లో ప్రకటించిన ఐటీ ఊరట ప్రధాన పాత్ర పోషించింది. ఈ నిర్ణయంతో రాజధాని నగరంలో ఏకంగా మూడింట రెండొంతుల దాకా ఉండే ప్రభుత్వోద్యోగులు, వేతన జీవుల్లో అత్యధికులు ఆ పార్టీవైపు మొగ్గారు. మధ్య తరగతి, పూర్వాంచల్ ఓటర్ల మద్దతు దానికి తోడైంది. వీటికి తోడు 2015, 2020ల్లో ఆప్‌కు అండగా నిలిచిన పలు వర్గాల ఓటర్లు కూడా ఈసారి కమలం పార్టీ వైపు మొగ్గారు. సాధారణంగా కేజ్రీవాల్ పార్టీకి మద్దతుదార్లయిన మహిళలు సైతం ఈసారి బీజేపీకి జైకొట్టారు. వారికి నెలకు రూ.2,500 అందిస్తామన్న హామీ బాగా పేలింది. పంజాబ్‌లో మహిళలకు నెలకు రూ.1,000 ఇస్తామన్న హామీని గెలిచాక నిలబెట్టుకోకపోవడం ఆప్‌కు ప్రతికూలంగా మారింది.

## 10న చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

కాగా గత ఏడాది అక్టోబరు 17 తేదీన ఎస్ఎల్ బీసీ సమావేశం జరిగింది. ఎల్లుండి జరగబోయే సమావేశంలో వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలు, పీ4 విధానం అమలు అంశాలపై ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది.ప్రాథమిక రంగానికి రుణాల వితరణ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహకారం, వార్షిక రుణ ప్రణాళికలపై సమీక్ష, 228 వ బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, యాక్షన్ టేకెన్ రిపోర్టు పైన ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. టిడ్కో ఇళ్లు, డ్వాక్రా రుణాలు, ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, పీఎం స్వానిధి లాంటి కేంద్ర పథకాలపైనా సమీక్షించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ నెట్వర్క్ డిజిటల్ జిల్లాల అంశంపైనా ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర శాఖల మంత్రులు.. ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.

## మరో ట్రంప్ ఉత్తర్వుకు చుక్కెదురు

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ(యూఎస్ఎయిడ్) ఉద్యోగుల విషయంలోనూ మరో కోర్టు కట్టడిచేసింది. వేలాది మంది యూఎస్ఎయిడ్ ఉద్యోగులను ఉద్యోగాలు మానేసి 30 రోజుల్లోపు స్వదేశానికి తిరిగొచ్చేయాలని ట్రంప్ ఇచ్చిన ఆదేశాలను వారం రోజులపాటు నిలుపుదల చేస్తున్నట్లు యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్ట్ జడ్జి కార్ల్ నిఖోల్స్ శుక్రవారం రాత్రి మధ్యంతర తీర్పు వెలువరిచారు. యూఎస్ఎయిడ్‌ను శాశ్వతంగా మూసేస్తానంటూ ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ పెట్టిన కొన్ని గంటలకే ఆయన నిర్ణయానికి వ్యతిరేకంగా తాత్కాలిక తీర్పు వెలువడటం విశేషం. విదేశాల్లో యూఎస్ఎయిడ్ ఉద్యోగులు, వారి జీవితభాగస్వాములు, చదువుకుంటున్న వారి పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారైన వేళ కోర్టు ఉత్తర్వులతో తాజాగా వారికి భారీ ఊరట లభించింది. అయితే ఈ విభాగానికి నిధులు ఆపేయాలంటూ ట్రంప్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దుచేయాలంటూ ది అమెరికన్ ఫారెన్ సర్వీస్ అసోసియేషన్, ది అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ సంస్థలు చేసిన విజ్ఞప్తిని జడ్జి తిరస్కరించారు. ట్రంప్ ప్రభుత్వం ఆదేశించడంతో యూఎస్ఎయిడ్‌లో ఇప్పటికే 500 మంది ఉద్యోగులు సెలవులపై వెళ్లగా మరో 2,200 మంది శనివారమే సెలవుపై వెళ్లాల్సి ఉంది. యూఎస్ఎయిడ్ అనేది ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాల్లో సహాయక, అభివృద్ధి, దాతృత్వకార్యక్రమాలు నిర్వహిస్తోంది. ప్రతి ఏటా వందల కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తున్నారు. 2016 గణాంకాల ప్రకారం యూఎస్ఎయిడ్ ప్రభుత్వ విభాగంలో 10,235 మంది ఉద్యోగులు ఉన్నారు. వీరిలో మూడింట రెండొంతుల మంది విదేశాల్లో పనిచేస్తున్నారు. విదేశాలకు అపరిమిత సాయం అమెరికాకు గుదిబండగా మారిందని, ఉద్యోగుల్లో 90 శాతం మంది తీసేయాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులోభాగంగానే దశలవారీగా చాలా మంది సెలవుల మీదకు స్వదేశానికి తిరిగొచ్చేయాలని ట్రంప్ ప్రభుత్వం హెచ్చరించింది. శాశ్వతంగా తిరిగొస్తున్నందున ప్రయాణఖర్చులు కూడా చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పింది. అయితే విధులు నిర్వర్తిస్తున్న దేశంలోనే ఈ సిబ్బంది పిల్లలు చదువుకుంటున్నారు.

## ఓటరు దేవుడా..అని దండం పెట్టి మోసం చేస్తున్నారు: వైఎస్ అవినాష్‌రెడ్డి

వైఎస్సార్‌జిల్లా: కూటమి ప్రభుత్వం అన్ని విధాల విఫలం అవుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. శనివారం(ఫిబ్రవరి8) వైఎస్సార్ జిల్లా జెడ్పీ మీటింగ్ అనంతరం అవినాష్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'రైతులకు రూ.20వేలు ఇస్తామన్నారు. ఇంతవరకు ఇచ్చింది లేదు. మా అధినేత వైఎస్ జగన్ 9 గంటల విద్యుత్ సరఫరా ఇస్తే దాన్ని 7 గంటలకు కుదించేందుకు ప్రయత్నిస్తున్నారు. అదే జరిగితే రోడ్లెక్కుతాం.రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం.రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. పంటల బీమా లేదు. కనీసం బీమా ప్రీమియం కూడా రైతులే కట్టుకోవాల్సి వస్తోంది. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ దరఖాస్తులు వేలల్లో పెండింగులో ఉన్నాయి. వాటినీ మంజూరు చేయడం లేదు. గతంలో ఉన్న పథకాలూ అమలు చేయడం లేదు. గొప్పలు చెప్పుకున్న సూపర్ సిక్స్ అమలు అంతకన్నా లేదు.కానీ ఈ 9 నెలల్లో 1.40లక్షల కోట్లు అప్పు మాత్రం తెచ్చారు..ఎక్కడ ఖర్చు చేశారో తెలియదు. చంద్రబాబు అనుభవం ఉన్న ఆర్థిక వేత్త అని చెప్పుకుంటారు. ఆయన కచ్చితంగా సూపర్ సిక్స్ అమలు చేసి తీరాల్సిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే ఆనాడు హామీలు ఇచ్చారు కదా.

# ఢిల్లీ కోట చిక్కింది!

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ హవాలో ఆప్ నేత, సీఎం ఆతిషి కనాకష్టంగా గట్టెక్కగా ముగ్గురు మినహా ఆప్ మంత్రులంతా ఓటమి బాట పట్టారు. ఆప్ దిగ్గజ నేత, మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా కూడా ఓటమి చవిచూశారు. అయితే ఆప్‌కు కోలుకోలేని షాకివ్వడం మినహా కాంగ్రెస్ కూడా బావుకున్నదేమీ లేదు. ఢిల్లీలో వరుసగా మూడోసారి కూడా ఖాతాయే తెరవలేక చెత్త హ్యాట్రిక్‌ను మూటగట్టుకుంది. ఆ పార్టీ అభ్యర్థులు చాలాచోట్ల ఏకంగా డిపాజిట్లే కోల్పోయారు! బీజేపీకి 45.56 శాతం ఓట్లు రాగా ఆప్‌కు 43.57 శాతం వచ్చాయి. కాంగ్రెస్ 6.34 శాతం ఓట్లతో సరిపెట్టుకుంది. 2020 ఎన్నికల్లో ఆప్ 53.57 శాతం ఓట్లతో 62 సీట్లు కైవసం చేసుకోగా బీజేపీ 38.51 శాతం ఓట్లతో కేవలం 8 సీట్లతో సరిపెట్టుకుంది. 2015లో ఆప్ ఏకంగా 67, బీజేపీకి కేవలం 3 సీట్లొచ్చాయి. 2013లో ఆప్ తన తొలి ఎన్నికల్లోనే ఢిల్లీ అసెంబ్లీలో 28 సీట్లు నెగ్గి సత్తా చాటింది. బీజేపీ ఢిల్లీలో చివరగా 1993 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించింది. కానీ ఐదేళ్లలోనే ముగ్గురు సీఎంలను మార్చి అప్రతిష్ట మూటగట్టుకుంది. దాంతో 1998లో కాంగ్రెస్ చేతిలో పరాజయం పాలైంది. అప్పట్నుంచి 2013 దాకా 15 ఏళ్లపాటు షీలా దీక్షిత్ సారథ్యంలో హస్తినలో సాగిన కాంగ్రెస్ హవాకు ఆప్ ఆవిర్భావంతో తెర పడింది.

ఆద్యంతం బీజేపీదే పైచేయి

అటు బీజేపీ, ఇటు ఆప్ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోరు ఈసారి ఆద్యంతం హోరాహోరీగా సాగింది. ఫిబ్రవరి 5న పోలింగ్ జరిగింది. శనివారం ఫలితాలు వెల్లడయ్యాయి. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలైంది. కాసేపటికే ట్రెండ్స్ వెలువడ్డాయి. వాటిలో మొదటినుంచీ బీజేపీ హవాయే కొనసాగుతూ వచ్చింది. అడపాదడపా ఒకట్రెండు రౌండ్లలో మినహాయించి కేజ్రీవాల్ మొదటినుంచీ వెనుకంజలోనే కొనసాగుతూ వచ్చారు. మధ్యలో రెండు పార్టీల మధ్య అంతరం తగ్గినట్టు కన్పించినా చూస్తుండగానే బీజేపీ దూసుకెళ్లింది. దాంతో ఆ పార్టీ కార్యాలయంలో ఆనందోత్సాహాలు మిన్నంటాయి. నేతలు, కార్యకర్తలు, అభిమానులు బాణసంచా పేలుళ్లు, వాయిద్యాల హోరుతో హోరెత్తించారు. ఆప్, కాంగ్రెస్ ప్రధాన కార్యాలయాలు బోసిపోయి కన్పించాయి. ఇటీవలే హరియాణాతో పాటు కీలకమైన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయంతో దూకుడు మీదున్న బీజేపీ అదే ఊపులో ఇప్పుడు ఢిల్లీనీ చేజిక్కించుకుంది. దాంతో దేశవ్యాప్తంగా కాషాయశ్రేణులు సంబరాల్లో మునిగిపోగా ఆప్, కాంగ్రెస్‌తో పాటు విపక్షాలన్నీ డీలాపడ్డాయి. తాజా ఫలితాలతో విపక్ష ఇండియా కూటమి ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. బీజేపీ విజయాన్ని



చరిత్రాత్మకంగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించగా ప్రజాతీర్పును అంగీకరిస్తున్నామని, నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తామని కేజ్రీవాల్ ప్రకటించారు. గెలుపోటములతో నిమిత్తం లేకుండా ప్రజల తరఫున తమ పోరాటం కొనసాగుతుందని ఆతిషి పేర్కొన్నారు. ఈ ఎన్నికలు ఆప్‌కే అగ్నిపరీక్షగా నిలిచాయని తప్ప తమకు కాదని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ వద్రా చెప్పుకొచ్చారు.

**పర్వేశే సీఎం!**

బీజేపీ ఘనవిజయం నేపథ్యంలో ఢిల్లీకి కాబోయే సీఎం ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. అయితే కేజ్రీవాల్‌ను మట్టికరిపించిన జెయింట్ కిల్లర్‌గా మారిన పర్వేశ్‌సింగ్ పేరే ఈ జాబితాలో ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన తండ్రి సాహెబ్‌సింగ్ వర్మ కూడా 1993%-%98 మధ్య ఢిల్లీ సీఎంగా చేయడం విశేషం. సీఎం ఎవరన్నది పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని పర్వేశ్‌తో పాటు ఢిల్లీ బీజేపీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ కూడా చెప్పుకొచ్చారు.

## మూడోసారి 'సున్నా'!

న్యూఢిల్లీ: దేశ రాజధానిలో పూర్వ వైభవాన్ని సాధించాలని ఆశపడ్డ కాంగ్రెస్ పార్టీకి వరుసగా మూడోసారి కూడా భంగపాటే ఎదురైంది. అధికార పీఠాన్ని అధిరోహించే శక్తి లేకున్నా కనీసం తమ అస్థిత్వాన్ని నిలుపుకోవాలన్న ఆశలపై ఢిల్లీ ఓటర్లు పూర్తిగా నీళ్లు చల్లారు. హ్యాట్రిక్ విజయాలతో 1998 నుంచి వరుసగా 15 ఏళ్ల పాటు ఢిల్లీని పరిపాలించిన కాంగ్రెస్ ఆ తర్వాత హ్యాట్రిక్ పరాజయాలు నమోదు చేసింది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్క స్థానం కూడా గెలుచుకోలేకపోయింది. వరుసగా మూడు సార్లు ఓడిపోవడం కాంగ్రెస్ శ్రేణులకు తీవ్ర నిరాశకు గురిచేసింది. గత ఎన్నికల కంటే కొంత మెరుగైన స్థాయిలో ఓట్లు సాధించినప్పటికీ సీట్ల ఖాతా తెరవలేదు. ఢిల్లీలో 2015, 2020 ఎన్నికల్లో ఒక్క సీటు కూడా నెగ్గని కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత ఎన్నికల్లో కనీసంగా 10 స్థానాలు గెలుచుకోవాలన్న లక్ష్యంతో బరిలోకి దిగింది. ఇందుకు అనుగుణంగా ఎన్నో హామీలు ఇవ్వడంతో పాటు కాంగ్రెస్ అగ్రనేతలు ప్రచారం నిర్వహించారు. అయితే అధికార ఆమ్ ఆద్మీ పార్టీతో పొత్తు లేకపోవడం దెబ్బకొట్టింది. అడిగినన్ని సీట్లు ఇచ్చేందుకు ఆప్ నిరాకరించడంతో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేసింది. ప్రధాన పోటీ బీజేపీ, ఆప్‌ల మధ్యే కొనసాగుతుండటంతో కాంగ్రెస్‌ను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. 2008లో 48 శాతం ఓట్లతో 43 సీట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీ 2013లో 24.70 శాతం సీట్లతో 7 సీట్లకు పరిమితమైంది. 2015లో కాంగ్రెస్‌కు 9.7 శాతం, 2020లో 4.3 శాతం ఓట్లు వచ్చినా ఒక్క సీటు కూడా గెలువలేదు. ఇక ప్రస్తుత ఎన్నికల్లో ఆ పార్టీ దాదాపు 6.38 శాతం ఓట్లను రాబట్టుకుంది. 70 శాతానికి పైగా అభ్యర్థులు డిపాజిట్లు సైతం కోల్పోయారు. ఆప్‌తో పొత్తుపెట్టుకొని పోటీ చేస్తే కనీసం ఖాతా తెరిచే పరిస్థితి అయినా ఉండేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

**పనిచేయని హామీలు**

ఢిల్లీ అసెంబ్లీలో ఎలాగైనా పాగా వేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఓటర్లపై అనేక హామీలు గుప్పించింది. ఎన్నికలకు కొన్ని నెలల ముందే ఐదు గ్యారంటీలను ప్రకటించింది. 'ప్యారీ దీదీ యోజన' కింద మహిళలకు నెలకు రూ.2,500, రూ.500లకే ఎల్‌పీజీ సిలిండర్, కుటుంబాలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్, పింఛను రూ.2,500 నుంచి రూ.5,000కు పెంపు, నిరుద్యోగ యువతకు ఏడాదిపాటు నెలకు రూ.8,500 ఆర్థిక సహాయం వంటి హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లింది. తన మేనిఫెస్టోలో సైతం కులగణనా, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, వితంతువుల కుమార్తెల పెళ్లికి రూ.1.10 లక్షల ఆర్థిక సాయం, ఢిల్లీవ్యాప్తంగా 100 ఇందిరా క్యాంటీన్ల ఏర్పాటు వంటి హామీలతో ముందుకెళ్లినా ఆ పార్టీని జనం పట్టించుకోలేదు. వీటికితోడు యమునా నదీ కాలుష్యాన్ని ప్రచారాస్త్రంగా మలుచుకున్నా ఉపయోగపడలేదు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే తదితరులు ప్రచారం చేసినా పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. కాంగ్రెస్ కీలక నేతలైన సందీప్ దీక్షిత్ న్యూఢిల్లీ నియోజకవర్గంలో 25,520 ఓట్ల తేడాతో ఓటమి చెందగా, కల్కాజీ నియోజకవర్గంలో అల్కా లాంబ 47,691 ఓట్ల తేడాతో, నాంగ్‌లోయి నుంచి రోహిత్ చౌదరి 36,401 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

## అన్ని సీట్లూ గెలవాలి: కిషన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర నాయకత్వం ఆదేశించింది. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ఎండగడుతూ, రేవంత్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న మోసాలను ప్రజలకు వివరించేలా ప్రచారాన్ని ఉధృతం చేయాలని సూచించింది. శనివారం ఓ స్టార్ హోటల్‌లో తొలుత పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు, ఆ తర్వాత రాష్ట్రపదాధికారులతో జరిగిన కీలక సమావేశాల్లో.. తాజా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా కరీంనగర్%-% నిజామాబాద్%-% మెదక్%-% ఆదిలాబాద్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య, ఇదే నియోజకవర్గం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజిరెడ్డి, నల్లగొండ- ఖమ్మం- వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తంరెడ్డిలను రాష్ట్ర నాయకత్వం పరిచయం చేసింది. ఈ సమావేశాలకు అధ్యక్షత వహించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. 'రానున్న రోజుల్లో కర్ణాటక, తెలంగాణలో స్వతంత్రంగా అధికారంలోకి వస్తాం. కేరళ, తమిళనాడులో కూడా బీజేపీ బలం పెరిగింది. తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు, యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ ఉద్యోగుల పట్ల వివక్షతో వ్యవహరిస్తోంది'అని విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యోగులు, మేధావులు, నిరుద్యోగులు, విద్యార్థులు.. ప్రతిఒక్కరూ చైతన్యంతో ఆలోచించి ప్రజల పక్షాన నిలిచిన బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు డా.కె.లక్ష్మణ్, డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్, ఎం.రఘునందన్‌రావు, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, కాటపల్లి వెంకటరమణారెడ్డి, రామారావు పటేల్, ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు ఎన్.రామచంద్రరావు, పొంగులేటి సుధాకరరెడ్డి, పార్టీనేతలు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, డా.కాసం వెంకటేశ్వర్లు, డా.ప్రకాశ్‌రెడ్డి, ఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.32,024 కోట్లు వెంటనే ఇవ్వండి: భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ : కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన రూ.32,024 కోట్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన ఢిల్లీలోని సఫ్దర్‌గంజ్ నివాసంలో నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నిధుల వివరాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి వివిధ మార్గాల్లో రావాల్సిన నిధులకు సంబంధించి గతంలో రాసిన లేఖలను సైతం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం సహాయం చేసే పథకాలతోపాటు ప్రాయోజిత పథకాలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గ్రాంటు, షెడ్యూల్ 9 క్రింద ఉన్న సంస్థల నిర్వహణ కోసం అయ్యే ఖర్చు, విద్యుత్ కొనుగోళ్ల కోసం ఖర్చు చేసిన నిధులు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ కింద తీసుకున్న నిధులు అన్ని కలిపి రూ.32,024 కోట్లను ఇవ్వాలని కోరారు.

**ఏపీ నుంచి బకాయిలు ఇప్పించండి**

హైదరాబాద్‌లోని పలు రాజ్యాంగ సంస్థల భవనాల నిర్వహణ ఖర్చుల కింద ఏపీ ప్రభుత్వం నుంచి తెలంగాణకు రావాల్సిన రూ.408 కోట్లను వెంటనే ఇప్పించాలని కేంద్ర ఆర్థిక మంత్రిని భట్టి కోరారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం%-% 2014లోని సెక్షన్ 56 (2) ప్రకారం రావాల్సిన రూ.208.24 కోట్లను కూడా చెల్లించాలని విజ్ఞప్తి



చేశారు. ఈ సందర్భంగా భట్టి వెంట ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, బలరాం నాయక్, అధికారులు ఉన్నారు.

ప్రజల అస్త్రం
ఆదివారం
9-2-2025



# దేవకన్యల రక్షణలో విలువైన స్థలం!!!

## ఏడాది పొడవునా నీరు పారుతున్న భూమి!!!

## సాగు చేసిన వారు కష్టాలు పాలు!!!

## ఆ భూమి జోలికి వెళ్లేందుకు భయం భయం!!!

విలువైన భూములకు భూ యజమానుల రక్షణ ఉంటుంది. కొన్నిచోట్ల దేవతలు ఉన్నారు అనే వినికిడి వినిపిస్తుంటాయి. అని అది వాస్తవం కాదు అలానే అంటారు అనే అభిప్రాయాలు లేకపోలేదు. దేవకన్యలు సంచరిస్తున్నట్లు, సంరక్షిస్తున్నట్లు పురాణాల్లో సినిమాల్లో వింటుంటాం, కానీ నిజ జీవితంలో అటువంటి సంఘటన ఎదురైతే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించలేము. 365 రోజులు నీరు పారుతూ సాగుకు వీలైన చదునుగా ఉన్న సుమారు రెండు ఎకరాల భూమి ఏళ్ల తరబడి ఖాళీగానే ఉంటుంది. సెంటు భూమి కనిపిస్తే ఆక్రమించే ఈ రోజుల్లో పుష్కలంగా నీరు అందుతూ సాగుకు అనుకూలంగా ఉన్న ఆ భూమి జోలికి వెళ్లేందుకు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రధాన రహదారికి పక్కనే ఉన్నప్పటికీ ఎవరు సాహసించలేకపోతున్నారు. అనకాపల్లి జిల్లా కేంద్రానికి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న స్థలానికి సంబంధించి అస్త్రం ప్రతినిధి సేకరించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కోనాం పంచాయతీలో గల కోనాం రెవెన్యూ పరిధిలో గుడివాడకు వెళ్లే రహదారికి పక్కనే సారిక గడ్డ అనే పేరు గల భూమి ఉంది. ఈ భూమి సాగుకు వీలుగా ఉంది. దిబ్బలు ముళ్ళపదలతో నిండి లేదు. ఏడాది పొడవునా నీరు పారుతూ గడ్డి,కొండ చామదుంపల మొక్కలు పెరుగుతూ ఉంటాయి. రహదారి పై భాగాన అటవీ ప్రాంతం ఉండడంతో అది కాస్త కోనాం గ్రామస్తులకు జీడి మొక్కలు పెంచుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీంతో కోనాం గ్రామానికి చెందిన పలువురు జీడిమొక్కులు పెంచుకొని వచ్చే పలసాయాన్ని అనుభవిస్తూ జీవిస్తున్నారు. పక్కనే సుమారు రెండు ఎకరాల పైబడి బంగారం లాంటి భూమి ఉన్నప్పటికీ వారు సైతం సాగు చేసేందుకు ముందుకు రావడం లేదు. ప్రతి ఏడాది ఆ సమీప ప్రాంత జీడి తోటలో యజమానులు ఆ ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి కోళ్లు బలి ఇచ్చిన అనంతరం జీడి పలసయాన్ని సేకరిస్తుంటారు. కానీ ఆ భూమి సాగు చేసేందుకు శ్రద్ధ చూపరు. ఈ భూమిని చూసి అల్లూరి సీతారామరాజు జిల్లా అల్లం పుట్టుకు చెందిన ఒక కుటుంబం వచ్చి ఆ ప్రాంతంలోనే నివాసాన్ని ఏర్పరచుకొని సాగు చేసేందుకు




ప్రయత్నించి అష్ట కష్టాలు పడి, భయభ్రాంతులకు గురై విడిచిపెట్టి వెళ్లిపోయారు. అనంతరం అనంతగిరి మండలం నుండి మరో కుటుంబం వచ్చి నివాసం ఏర్పరచుకొని సాగు చేసేందుకు ప్రయత్నించి రాత్రులు అలజడి కలుగుతుందని సాగు చేయలేక కష్టాలు భరించలేక వారు వెళ్లిపోయారు. అనంతరం జి మాడుగుల మండలం నుండి పి వి టి జి కులస్తులు వచ్చి నివాసం ఏర్పరచుకొని అక్కడ ఉన్న దేవతలను మంత్ర శక్తితో బంధించామని సాగుకు ప్రయత్నించి విఫలమై కష్టాలు భరించలేక వారు తిరిగి వెళ్ళక తప్పలేదు. ఆ భూమి నుండి రోడ్డు దిగువకు వస్తున్న నీటిని ఉపయోగించి దిగువన కొంతమంది సాగు చేపడుతున్నారు. ఎప్పుడు సాగు చేసిన విధంగానే సాగు చేయాల్సిందే తప్ప ఏ మాత్రం ఖాళీ స్థలం ఉంది కదా అని ఆక్రమించినట్లయితే తమ పశు సంపద మృతి చెందుతుందని కలలో హెచ్చరికలు జారీ అవుతున్నాయని, దీంతో ప్రతి ఏడాది కోళ్లు బలి ఇచ్చి సాగు చేయాల్సిన పరిస్థితి నెలకొందని రోడ్డు దిగివనగల సాగుదారు చెబుతున్నారు. దీనిపై గ్రామస్తులను విచారించగా ఈ ప్రాంతంలో దేవకన్యలు సంచరిస్తున్నాయని ఆ భూమి దేవకన్యల సంరక్షణలో ఉందని, ఆ భూమిలో దేవకన్యలు రాత్రులు విహరిస్తాయని, రాత్రి 12 నుండి రెండు గంటల మధ్య ఎవరు ఈ ప్రాంతంలో రాకపోకలు కొనసాగించారని అలా చేస్తే ఇబ్బందులకు గురి కావలసి వస్తుందని ఈ ప్రాంతీయులు తెలుపుతున్నారు. తెగించి ఆ సమయంలో ఆ రహదారి గుండా వెళ్లినవారు కొంతమంది తీవ్ర ఇబ్బందులు పడగా కొంతమంది మృతి చెందారని దాంతో 12 నుండి రెండు గంటల మధ్య ఈ ప్రాంతంలో రాకపోకలు ఉండవని గ్రామస్తులు తెలిపారు. నేటి ఆధునిక యుగంలో సైతం భూములను దేవకన్యలు సంరక్షిస్తున్నారంటే ఆశ్చర్యపోక తప్పదు. ఇంత విలువైన భూమి రోడ్డు పక్కనే ఉన్న ఎవరూ సాహసించలేకపోతున్నారంటే దేవకన్యల సంచారం నిజమేననక తప్పదు.



# కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా గుంటి స్వరూప నియామకం

**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 8:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్తూ అందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం యొక్క అదేశాలతో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వలను అధికంగా చేయించడంలో కీలక పాత్ర వహించి, పార్టీ కార్యక్రమంలలో చురుగ్గా పాల్గొంటు పార్టీ బలోపేతానికి కృషి చేసిన సందర్బంగా మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర న్యాయకత్వం గుంటి స్వరూప శ్యామ్ సేవలను గుర్తించి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు మరియు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుంటి స్వరూప శ్యామ్ కు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మెడిపెల్లి సత్యం, రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు, జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న మరియు కాంగ్రెస్ నాయకుల అందరికి పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం



**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి,08):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరేం గ్రామంలొని శ్రీ వేంకటేశ్వర ఆలయం లో స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది భక్తులు పెద్దయెత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కృపకు పాత్రులు అయినారు. స్వామి వారి కల్యాణ మహోత్సవం లో ఎక్స్ ఎంఎల్ సి చెన్నడి సుధాకరావు, కోరేం సింగల్ విండో చైర్మన్ తీపిరెడ్డి కిషన్ రెడ్డి, ఎక్స్ సర్పంచ్ ఎన్ రామకృష్ణ, ఎక్స్ ఎంపీటీసీ డి మమత సృజన్ రెడ్డి, నిర్వాహకులు కొమ్ముల ఆనందరెడ్డి,బీజేపీ నాయకుడు క్యాతం తిరుపతి రెడ్డి, సింగిల్ విండో డైరక్టర్స్ పులి హన్మాండ్లు,డి. వెంకటరెడ్డి,స్వామిరెడ్డి ఏ, సంబు ఇలేందర్, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం

## ఫిబ్రవరి 10న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ మహాధర్నా ను విజయవంతం చేయండి

### మా లోతు బాలు నాయక్,తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సూర్యాపేట




**మఠంపల్లి, ఫిబ్రవరి 8,(అస్త్రం న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని ప్రాధాన్యత గల ప్రజా రంగాలను సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్ ను నిరసిస్తూ ఫిబ్రవరి 10న ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ మహాధర్నా కార్యక్రమంలో సూర్యాపేట.జిల్లా లోని కార్మిక వర్గం రైతులు వ్యవసాయ కూలీలు విద్యార్థులు యువకులు మహిళలు సామాజిక సంఘాల ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మాలోతుబాలు నాయక్ పిలుపునిచ్చారు.శనివారం మఠంపల్లి.మండల కేంద్రంలోఆయన మాట్లాడుతూ ఆదాని అంబానీలకు అనుకూలంగా పూర్తిగా పేదలు, కార్మికులు, రైతులు, కూలీల వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు కేంద్రం ప్రవేశపెట్టిన 50 లక్షల 60 వేల కోట్ల బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలకు కోత విధించారు అని విమర్శించారు ఎరువుల రాయితీలలో 16 వేల 900 కోట్లు ఆహార భద్రత రాయితీలలో 14454 కోట్లు గ్రామీణ ప్రాంతాల విద్యుత్ లో 9910 కోట్లు గ్రామీణ అభివృద్ధి రైతులలో 50వేల 50 518 కోట్లు ప్రధాని ఆవాస యోజన గృహ నిర్మాణ పథకంలో 293 కోట్లు పట్టణాభివృద్ధిలో నాలుగు 4 835 కోట్లు ఉపాధి హామీ పథకంలో 30 కోట్ల మంది పనిచేస్తున్నారని వారికి 15 కోట్ల జాబ్ కార్డులు ఉన్నాయని రెండు లక్షల 50 కోట్ల నిధులు అవసరం ఉండగా కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు.

# పసుపు పచ్చగా మారిన పంట పొలాలు

## పూ తోటలను తలపిస్తున్న జనుము సాగు

## ప్రకృతి ప్రేమికులను ఆహ్వానిస్తున్న జనుము పంట

**చీడికాడ అస్త్రం ప్రతినిధి:** ప్రకృతి అందాలతో ప్రకృతి పూలతో మన్యం ప్రాంతాలు పర్యటకులను కట్టిపడేస్తుంటాయి. కానీ అందుకు తీసిపోని విధంగా ప్రస్తుతం మైదాన ప్రాంతంలో సైతం పంట పొలాలు పచ్చని పూలతో దర్శనమిస్తూ ప్రకృతి ప్రేమికులను అహల్లాద పరుస్తున్నాయి. భూసారాన్ని పెంపొందించేందుకు జనుము పంటను వేస్తారు. మొక్కలు కొంత ఎదిగిన అనంతరం వాటిని సాగు భూమిలో కలియ దున్ని అనంతరం సాగు చేస్తే భూమికి సారం పెరుగుతుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. కానీ ప్రస్తుతం జనము గింజలు కేజీ 80 రూపాయలకు కొనుగోలు చేస్తుండడంతో రైతన్నలు జనుము పంట సాగు చేస్తూ ఆదాయం పొందుతూ వాణిజ్య పంటగా మార్చేశారు. దీంతోపాటు వరి కోతలు ముగిసిన అనంతరం జనుము విత్తనాలు వేసి సాగు చేపడుతున్నారు జనుము అధిక ఆదాయం ఇస్తుండడంతో రైతన్న లో దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని రైతన్నలు అధిక శాతం జనుము సాగు చేయడంతో పంట కాస్త పూత దశకు చేరింది. దీంతో పొలాలన్నీ పువ్వుల తోటలను తలపిస్తూ పసుపుపచ్చగా పొలాలన్నీ కనిపిస్తూ ప్రకృతి ప్రేమికులను కనువిందు చేస్తున్నాయి.



## 10టీవీ జర్నలిస్టుపై భౌతికదాడికి

# పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి

### రోజురోజుకి పెరుగుతున్న దాడులపై జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి

### ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవ సంఘం అధ్యక్ష కార్యదర్శి మహేష్, కృష్ణ




అల్లూరి జిల్లా అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: నిరంతరం ప్రజల కోసం తమకలాన్ని అక్షరాలుగా మార్చుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిజాలను వెలికితీసే జర్నలిస్టులపై దాడులు, భౌతిక దాడులు చేయడం సిగ్గుచేటని ఆదివాసి విలేకర్ల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు టి మహేష్ కార్యదర్శి కె కృష్ణరావు అన్నారు. శనివారం ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం కార్యాలయంలో వారు మాట్లాడుతూ 10 టీవీ జర్నలిస్ట్ వంచుర్బా మత్స్యలింగం పై భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తూమని, జిల్లా డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ గసాడ వెంకట్రావుపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కురిడే మెట్ట కొత్తబు గ్రామస్తులు దేవరపల్లి గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న నల్లరాయి క్వారీ నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చి మీడియాతో మాట్లాడడానికి వచ్చిన సమయంలో అక్కడికి కవరేజ్ కోసం వెళ్లిన 10టీవీ విలేకరిపై భౌతిక దాడికి దిగడం జిల్లాస్థాయి అధికారికి తగునా! ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తు వాస్తవాలను వెలుగులోకి తేస్తే జీర్ణించుకోలేక జర్నలిస్టుల పై దాడులు ప్రతి దాడులు భౌతిక దాడులు చేయడం ప్రజాస్వామ్యంలో సరైనది కాదన్నారు. విధి నిర్వహణలో ఉన్న విలేకరి పై పత్రికా స్వేచ్ఛకు వ్యతిరేకంగా దాడి చేయడానికి సిగ్గుచేటన్నారు. వార్తను కవర్ చేసేందుకు వెళ్లి వాస్తవాలను వెలుగులోకి తెచ్చిన రిపోర్టర్లపైన దాడి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్తంభమని అలాంటి మీడియా జర్నలిస్టుల పైన దాడి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అక్రమ వ్యాపారులు వాస్తవాలు రాసే జర్నలిస్టులపై అక్కడక్కడ ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని, రోజురోజుకూ దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో జర్నలిస్టులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుపై దాడికి పాల్పడిని వారిని తక్షణమే అరెస్ట్ చేసి చట్టపరంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రెజరరీ మిన్నా నాయక్ లీగల్ అడ్వైజర్ ఎ. రాజారావు,కోటిబాబు,పి.రాంబాబు, ఎస్ బాలకృష్ణ పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం

**మఠంపల్లి, ఫిబ్రవరి 8,అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు శనివారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కల్యాణంలో పాల్గొన్న దంపతులు భాస్కర్ చిన్ని శ్రీనివాస్ స్రవంతి, కట్టె మూర్తి సాయి కృష్ణ మణికంఠ, రాయప్రోలు అచ్చుతా రామశర్మ సువర్చల, పందిరి అభిషేక్ కుమార్, కంబాల లక్ష్మి వారలు పాల్గొన్నారు.

## ఢిల్లీ బి జె పి విజయం తో మహాకుంభమేళా కు తరలిన వెంకట శివ

**మఠంపల్లి, సూర్యాపేట జిల్లా,ఫిబ్రవరి 8,(అస్త్రం న్యూస్ ):** ఢిల్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా తెలంగాణ రాష్టం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల బి జె పి పార్టీ మండల అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకట శివ మహా కుంభమేళా యాత్ర లో పాల్గొని పుణ్య స్నానం ఆచరించి శివ స్వామీ వారిని దర్శించు కున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి ఆఫ్ పార్టీ అధ్యక్షులు కేజ్రివల్ అవినీతి ఊభిలో కూరుకు పోయారని అందుకే ఢిల్లీ ప్రజలు, కాంగ్రెస్ పార్టీని, ఆఫ్పార్టీని తుంగలోకి తొక్కి బి జె పి కి అధికారం కట్టపెట్టారని అన్నారు.మఠంపల్లి మండల బి జె పి నాయకులు, పార్టీ కార్యకర్తలు, హిందూ సోదరి, సోదరి మణులు ఆనందోశ్చావాలమధ్య విజయ సభారాలు జరుపుకోవాలని వారణాసి నుండి పిలుపునిచ్చారు.



## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కూస రవీందర్ తండ్రి మృతి

**పరామర్శించినమంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,**

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 08):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ( ముంపు గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షుడు ) కూస రవీందర్, తండ్రి కూస రామ స్వామి, మరణించడంతో నీలోజిపల్లి లోని వారి నివాసానికి వెళ్లి కూస రామస్వామి, పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుస రవీందర్, వాళ్ల కుటుంబ సభ్యులను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, వెంట కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరామర్శించారు.



## రైతుల పంట పొలాలకు నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యేను కలిసిన రైతులు

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 08):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం జగ్గారావుపల్లి గ్రామ రైతులు పంట పొలాలకు వరదవెల్లి క్రాస్ రెగ్యులెటర్ నుండి వరద కాలువ లింక్ కెనాల్ ద్వారా నీళ్లు విడుదల చేసి పంటలు ఎండిపోకుండా చూడాలని ఏమ్మెల్యే ని కలువగా తక్షణమే స్పందించి అధికారులతో ఫోన్లో మాట్లాడి రేపటిలోగా నీళ్లను విడుదల చేపిస్తా అని రైతులకు హామీ ఇచ్చిన చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం. ఆయన వెంట కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు ఉన్నారు.



# ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడాలి

### నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు సుమన్ కుమార్ బేరీ

**పాడేరు ఉత్తరాంధ్ర బ్యూరో:** ఆకాంక్ష జిల్లాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడాలని నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు సుమన్ కుమార్ బేరీ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఆకాంక్ష బ్లాక్ల అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారు మూల గ్రామాలను మరింత వేగంగా అభివృద్ధి చెందాలన్నారు. వైద్య ఆరోగ్య సేవలు, పోషకాహారం, వ్యవసాయం నీటిపారుదల సదుపాయాలు, ఆర్థిక చేకూర్పు, నైపుణ్యాభివృద్ధి, మారుమూల గ్రామాలకు కనీస సౌకర్యాలపై సమీక్షించారు. నీతి ఆయోగ్ మంజూరు చేసిన నిధుల వినియోగంపై అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రి ప్రసవాలకు ప్రజలు స్వయంగా వస్తున్నారా ? ఇంటి వద్ద ప్రసవాలకు ఆసక్తి చూపిస్తున్నారాని అధికారులను ప్రశ్నించారు.అటవీ హక్కు పత్రాలు జారీ చేసిన భూముల్లో రైతులు ఎటువంటి పంటలు వేస్తున్నారని ఆరా తీసారు. మారేడుమిల్లి, గంగవరం, వై.రామవరం ఆకాంక్ష మండలాల లబ్దిదారులతో పర్చువల్గా మాట్లాడి ప్రభుత్వ వైద్య సేవలు, పోషకాహారం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేసారు. అంగన్వాడీ, వైద్య సిబ్బంది మారుమూల గ్రామాలలో పర్యటించి ఆసుపత్రి ప్రసవాలపై అవగాహన కల్పించడం వలన ఆసుపత్రి ప్రసవాలు పెరిగాయని అధికారులు వివరించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు.జిల్లా కలెక్టర్ ఎ. ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామని రానున్న ఐదేళ్లో పూర్తి స్థాయిలో రహదారులు నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. 250 మంది జనాభా కలిగిన పివిటిజి గ్రామాలకు రహదారులు నిర్మిస్తామన్నారు. అటవీ హక్కు పత్రాలు జారీ చేసిన భూముల్లో రైతులు ఎటువంటి పంటలు వేస్తున్నారని ఆరా తీసారు. మారేడుమిల్లి, గంగవరం, వై.రామవరం ఆకాంక్ష మండలాల లబ్దిదారులతో పర్చువల్గా మాట్లాడి ప్రభుత్వ వైద్య సేవలు, పోషకాహారం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేసారు. అంగన్వాడీ, వైద్య సిబ్బంది మారుమూల గ్రామాలలో పర్యటించి ఆసు పత్రి ప్రసవాలపై అవగాహన కల్పించడం వలన ఆసుపత్రి ప్రసవాలు పెరిగాయని అధికారులు వివరించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు.జిల్లా కలెక్టర్ ఎ. ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామని రానున్న ఐదేళ్లో పూర్తి స్థాయిలో రహదారులు నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. 250 మంది జనాభా కలిగిన పివిటిజి గ్రామాలకు రహదారులు నిర్మిస్తామన్నారు. స్వయం సహాయ సంఘాలకు ఆర్థిక చేకూర్పు,రుణాలు అందించడం జరుగు తోందన్నారు. అదే విధంగా స్వయం సహాయ



సంఘాలు రుణాలను తిరిగి సకాలంలో చెల్లిస్తున్నాయని చెప్పారు. 1537 సెల్ టరవర్లు మంజూరు చేయగా 965 పూర్తి చేసి మొబైల్ కనెక్టవిటీ సౌకర్యాన్ని కల్పించడం జరుగు తోందన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు, పాఠశాలలకు మౌలిక సదుపాయాలుసమకూరుస్తున్నామన్నారు. బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. విడివికే ఉత్పత్తులు బ్రాండింగ్ పై వివరించారు. 2.46 లక్షల మంది గిరిజన రైతులు 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్నారని వివరించారు. మరో లక్ష ఎకరాలలో కాఫీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశించిందన్నారు. గిరిజన రైతులు ప్రధానంగా కాఫీ, మిరియాలు, పసుపు, అల్లం, సీతా ఫలాలు, పైనాపిల్, రాజ్మా పంటలను సాగు చేస్తున్నారని స్పష్టం చేసారు. మార్గదర్శిని, బేస్ లైన్ ఎగ్జామ్స్, సూపర్ 50 కార్యాక్రమాల గురించి వివరించారు.గిరిజన విద్యార్ధులకు అందిస్తున్న ఆశ్రమ విద్యా వసతి సదుపాయలను తెలియజేసారు. నీతి ఆయోగ్ ఉపాధ్యాక్షులు ముందుగా స్థానిక గ్రంధాలయాన్ని సందర్శించారు. జిల్లా కలెక్టర్ నీతి ఆయోగ్ బృందానికి స్వాగతం పలికారు.ఈ సమావేశంలో నీతి ఆయోగ బృందం సభ్యులు పార్ధసారధి రెడ్డి, ఎ. ఎ. ఎం. కుమార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్. సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, రంప చోడవరం ఐటిడి ఏ పి. ఓ కట్టా సింహచలం, సబ్కలెక్టర్ కల్పశ్రీ, సబ్కలెక్టర్ శౌర్యమన్ పటేల్ జిల్లా వైద్య ఆరోగ్య , శాఖాధికారి డా. జమాల్ బాషా, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్.నంద్, ఐసి డి ఎస్ పిడి ఎన్. సూర్యలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమాధికారి ఎల్. రజని, నీతి అయోగ్ కోఆర్డినేటర్ నారాయణరెడ్డి, వివిద శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీకి కొండంత బలాన్ని ఇచ్చిన ఢిల్లి ఫలితాలు

### విశాఖ బీజేపీ అధ్యక్షుడు పరశురామ రాజు



**విశాఖపట్నం ఉత్తరాంధ్ర బ్యూరో:** ఢిల్లి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బీజేపీకి కొండంత బలాన్నిచ్చా యని విశాఖపట్నం జిల్లా ఎంఎంఎన్ పరశురామ రాజు పేర్కొన్నారు.విడుదలైన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా నగరంలోని లాసన్స్ బే కాలని బీజేపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు సంబరాలు చేసు కున్నాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతి కీలకమైన ఢిల్లిలో బీజేపీ కూటమి అఖండ విజయం సాధించడం పట్ల పార్టీ శ్రేణులు ఆనందంలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నగర బిజెపి శ్రేణులు స్వీట్లు పంచుకుంటూ ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎంఎల్సి రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం వికషిత్ భారత్ వైపు వడి వడిగా అడుగులు వేస్తోందని ఈ కీలక తరుణంలో డిల్లి విజయం తమకు గట్టి ఆత్మ స్థైర్యాన్ని ఇచ్చిం దన్నారు మోడీ నేతృత్వం లోని ఎన్డీయే ప్రభుత్వం సుస్థిర మైన అభివృద్ధి సాధిస్తూ సమర్ధ వంతమైన పరిపాలన అందించ డంతో దేశమంతా పార్టీ పట్ల అభిమానం వెల్లివిరుస్తోందన్నారు 27 సంవత్సర సుదీర్ఘ విరామం తరువాత 48 శాతం పైగా ఓట్లతో అపూర్వ విజయం సాధించడం శుభ పరిణామ మన్నారు ఈ కార్యక్రమంలో విశాఖ బిజెపి పార్లమెంట్ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, బీజేపీ సీనియర్ నాయకులు నాగేంద్ర,సుహాసిని ఆనంద్,కూరాడ పావని, పలువురు బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఒడిస్సా ముఖ్యమంత్రి ఆదివాసి మహిళలపై అనుచిత వాక్యాలు సరికాదు

### ఆదివాసి గిరిజన మహిళా సంఘం ఐద్వా.

**ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి:** ఒరిస్సా సీఎం గిరిజన మహిళలపై అనుచిత వ్యాఖ్యలు సరికాదని ఆదివాసి గిరిజన మహిళ సంఘం ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వరి,విజయ శనివారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు ఈశ్వరి మాట్లాడుతూగిరిజన మహిళలను ఉద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. ఆదివాసి గిరిజన మహిళలకు మనోభావాలు దెబ్బతీశాయని హెచ్చరించారు. దేశవ్యాప్త ఆదివాసి గిరిజన మహిళలకు ఒరిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ క్షమాపణ చెప్పాలన్నారు. లేనిపక్షంలో ఆదివాసి మహిళలు ఏకమై రాస్తారోకోలు, ర్యాలీలు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు.ఐద్వా మండల కార్యదర్శి విజయ మాట్లాడుతూ దేశంలో ఆదివాసి గిరిజన ప్రాంతంలో నివసిస్తున్న మహిళలకు చిన్నచూపు చూస్తూ, కించపరుస్తూ అనుశ్చిత వ్యాఖ్యలు చేయటం దుర్మార్గమని ఖండించారు. జీవనశైలి ని ఉద్దేశించి , ఉద్దేశపూర్వకంగానే మాట్లాడడం సమంజసం కాదన్నారు. తక్షణమే వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని భారత ఆదివాసి గిరిజన మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షన్న తదుపరి కార్యాచరణ రూపొందించేందుకు వెనకాలమని హెచ్చరించారు.



## 10 టీవీ జర్నలిస్టుపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి: ఏపీటిఆర్ఎస్

**ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి :** విలేకరులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సంఘం మండల బాడీ ఏపీ టీఆర్ఎస్ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఇటీవల పాడేరు 10టీవీ విలేఖరి మత్స్యలింగం వార్త సేకరణ వెళ్లే క్రమంలో అక్కడ ఉన్న జిల్లా డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ గాసడి వెంకటరావు చిందులు వేస్తూ భౌతికంగా దాడికి పాల్పడే ప్రయత్నం చేస్తూ నూటికి వచ్చినట్టు దురుసు మాటలతో వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న ఎలక్ట్రానిక్ ప్రింట్ విలేకరులపై అవమానకరంగా మాట్లాడటం ముంచంగిపుట్టు గిరిజన విలేకరుల సంఘం మండల బాడీ తీవ్రంగా ఖండించింది. విలేకరులపై దృష్టిగా వ్యవహరించిన జిల్లా డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ సర్వేయర్ వెంకట్రావు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ముంచంగిపుట్టు గిరిజన విలేకరుల సంఘం మండల బాడీ అధ్యక్షుడు



ఆర్ నాగభూషణ్, కార్యదర్శి కూడ మోహన్, గౌరవ అధ్యక్షులు కాంతరి మోహన్, పాంగి భాస్కరరావు, ఎస్ శంకర్రావు, జి కోటేశ్వరరావు, కే అనిల్ కుమార్, కే ఈశ్వరరావు, కే రాంబాబు, పి పులిరాజు లు డిమాండ్ చేశారు.



## దాతల సహకారంతో పాఠశాల మరమ్మత్తులు

**అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** వర్షం పడితే కారిపోతూ విద్యాబోధనకు ఇబ్బందికరంగా మారిన పాఠశాల మరమ్మతులకు దాతలు ముందుకు రావడంతో పాఠశాల మరమ్మతులకు నోచుకుంటుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలంలోని అయినాడ పంచాయతీ శివారు చీమల పల్లి లో గల గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాల గతంలో నిర్మించారు. భవనానికి స్లాబ్ వేయకుండా సిమెంట్ రేకులు వేసి నిర్మించారు. రేకుల కాస్త శిథిలావస్థకు చేరడం తో పాటు అక్కడక్కడ పగిలిపోవడంతో వర్షం పడితే నీరు కారిపోయి విద్యా బోధనకు ఇబ్బందికరంగా తయారయ్యేది. పలుమార్లు ప్రభుత్వానికి అధికారులు తెలిపిన స్పందించక పోవడంతో ఉపాధ్యాయులు విద్యాబోధన అలానే కొనసాగించేవారు. ఇటీవల గ్రామానికి వచ్చిన విశాఖపట్నం పి బి ఎల్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ పాఠశాల భవనానికి రేకులు మార్చేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. అదేవిధంగా రేకులు ఇనుప రాడ్లు అందజేశారు. సిమెంట్ ఇసుక కొనుగోలు చేయడమే కాకుండా తాపీ పనికి నగదులేమి ఏర్పడడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, లక్ష్మణరావు, మరో ఉపాధ్యాయుడు హరిబాబు ఇరువురు తమ సొంత నిధులను సమకూర్చి ఈ సుఖ సిమెంట్ కొనుగోలు చేయడమే కాకుండా తాపీ మేస్త్రిని ఏర్పాటు చేస్తూ రేకుల బిగించేందుకు సైతం కృషి చేశారు. జీతాలు తీసుకుంటున్నాం విద్యా బోధన చేస్తున్నాం పాఠశాల ఎలా పోతే మాకేంటి అనుకునే నేటి సమాజంలో ఆ పాఠశాల లో విధులు నిర్వహిస్తున్నాం, తమ కుటుంబాల పోషణకు దోహదపడే పాఠశాల తమకు దేవాలయంగా భావించి తమ సొంత నగదును కేటాయించి పాఠశాల మరమ్మతులకు శ్రీకారం చుట్టడంతో ఈ ప్రాంతంలో పలువురు ఉపాధ్యాయులను అభినందిస్తున్నారు.

## మన్యం బంద్ ఆదివాసి గిరిజనులు విజయవంతం చెయ్యాలి



**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా మన్యం బంద్ ను భారీ ఎత్తున పార్టీలకతీతంగా అందరం కలిసి మన చట్టాల కోసం, మన జీవన మనుగడ కోసం, పోరాటం చేయడానికి సిద్ధం గా అందరూ కలిసి ఒకే తాటిపై రావాలని, గిరిజన ఆదివాసీల మనోభావాలను దెబ్బ తీసేటట్లుగా మాట్లాడిన ప్రతి ఒక్కరూ తక్షణమే ఆదివాసీలకు క్షమాపణ చెప్పాలని,12న జరగబోయే బందు నీ జయప్రదం చేయాలని, వైయస్సార్సీపి కార్యకర్తలు నాయకులు అందరూ కొయ్యూరు ప్రధాన కేంద్రానికి తరలి రావాల్సిందిగా వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి సుమర్ల సూరిబాబు, బూదరాళ్ల పంచాయతీ వర్కింగ్ ప్రెసిడెంట్ కంకిపాటి శివకుమార్ పిలుపునిచ్చారు.

## కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముమ్మరంగా అభివృద్ధి పనులు..

**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అభివృద్ధి కార్యక్రమంలో జోరుగా జరుగుతున్నాయని టిడిపి ప్రధాన కార్యదర్శి దొరబాబు అన్నారు. కొయ్యూరు మండలం బుదరాళ్ళ పంచాయితి కన్నవరం గ్రామాన్ని సందర్శించిన తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు. యూనిట్ ఇంచార్జి కూనిశెట్టి చంద్రరావు మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ఏర్పాడి ఏడు నెలలు సమయంలోనే బుదరాళ్ళ పంచాయతీ లోకన్నవరం నుంచి వంతమర్రి. పిట్టలపాడు. గరిమండ వరకు తారు రోడ్డు పనులు జరుగుతున్నాయని,అలాగే పోకల పాలెం. గొడుమలంక. వరకు రోడ్డు కలవర్టు పనులు, బోడుదేవుల గాటి నుంచి కొత్త పల్లి. సల్దిగడ.చీడిపల్లి గ్రామాల మీదుగా పోకాలపాలెం రోడ్ వరకు పంచాయతీలో పలు గ్రామాలు రోడ్లు అభివృద్ధి పదంలో జరుగుతున్నవని చెప్పారు.ఈ ఐదు సంవత్సరాల పూర్తయ్యే లోపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. పవన్ కళ్యాణ్. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి రోడ్లు వేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు.



# వ్యాపారస్తులకు గోదాముగా మారిన పంచాయతీ పాత భవనం








**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** కొన్నాళ్ల వరకు పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉపయోగపడిన పంచాయితీ పాత భవనం ప్రస్తుతం వ్యాపారస్తులకు గోదాముగా మారింది. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కోణం పంచాయతీ కేంద్రంలో గతంలో కట్టిన పాత పంచాయతీ భవనం కార్యకలాపాలు నిర్వహించేందుకు ఉపయోగపడింది. అనంతరం పంచాయతీ నిర్వహణకు దిగిన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఎదురుగా భవనం నిర్మించి అక్కడికి మార్చారు. దీంతో ఖాళీ ఏర్పడిన భవనంలో ఆరోగ్య ఉప కేంద్రం తోపాటు అంగన్వాడి కేంద్రాన్ని నిర్వహించేవారు. అంగన్వాడి కేంద్రానికి భవన నిర్మించడంతో అంగన్వాడి కేంద్రం తరలిపోయింది. దీంతో కాళీ ఏర్పడిన ఆ గదిలో గ్రామంలో జరుగు గురువారం వారపు సంతకు వచ్చే వ్యాపారులు తమ గోదాముగా మార్చుకున్నారు. ఆ గదిలో కుండలు వివిధ రకాల మూటలు వేస్తూ గోదాము గా వాడుతున్నారు. కుండలు అధికంగా ఉండడంతో పాటు తలుపులు తెరిచి ఉంచడంతో పాములు చేరి నివసిస్తూ ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశాలు అధికంగా లేకపోలేదు. భవనం గదిలో మూటలు కుండలు అధికంగా ఉండడంతో క్రిమి కీటకాలు విశ్వ జంతువులు ఆవాసాలుగా మారే అవకాశాలు లేకపోలేదు. ప్రస్తుతం నూతనంగా నిర్మించిన సచివాలయం ఎదురుగానే ఉన్నప్పటికీ పంచాయతీ పాలకవర్గం పట్టించుకోకపోవడం విచారకరం. వ్యాపారుల అడ్డగా మారిన ఈ భవనం పంచాయతీ ఖాళీ చేయించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.




## ముగిసిన నవోదయ 9, 11 వ తరగతుల ప్రవేశ పరీక్ష



**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 8:** చొప్పదండి నవోదయ విద్యాలయంలో 9, 11 తరగతి ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షను శనివారము రోజున నిర్వహించారు. ఈ ప్రవేశ పరీక్ష కోసం సహకరించిన జిల్లా కలెక్టర్, పాఠశాల చైర్మన్, జిల్లా విద్యా నిర్వహణ అధికారి, ఇతర అధికారులకు ప్రిన్సిపల్ మంగతాయారు కృతజ్ఞతలు తెలిపారు. 9వ తరగతి ప్రవేశానికి 1340 దరఖాస్తులు రాగా పరీక్షకు 802 మంది హాజరయ్యారని, అలాగే ఇంటర్ ప్రవేశపరచకు 1278 దరఖాస్తులు రాగా పరీక్షకు 1021 మంది హాజరయ్యారని ఆమె తెలిపారు.



## క్యాన్సర్ తో మృతి చెందిన బాలుని కుటుంబీకునికి ఆర్థిక సహాయం: గోకిరి శ్యామ్ ప్రకాష్

**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి :** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలోని రాజేంద్రపాలెం వాస్తవ్యులు బ్లడ్ క్యాన్సర్ తో పోరాడి చివరికి గత వారం రోజుల క్రితం మృతి చెందాడు. మృతి చెందిన బాలుడు కొయ్యూరు లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో10వ తరగతి చదువుతున్నాడు. మృతి చెందిన బాలునికి తల్లీ దండ్రులు,అన్నా తమ్ముడు, అక్కా చెల్లెళ్ళు కూడా లేరు. చిన్నాన్న శ్రీను, వరుసకు నాన్నమ్మ అయిన రాజులమ్మ లు అబ్బాయి బాగోగులు చూచు కుండేవారు.వీరు నిరుపేదలు. మృతి చెందిన బాలుడి దిన కార్యం చేయు నిమిత్తము దుమంతి సత్యనారాయణ, రెవిన్యూ ఉద్యోగి,రత్నాజీ,బొంకు సుధాకర్, వికాస రెడ్డి,కొంత ఆర్థిక సహాయం తో విందుకు సరిపడు ఆహార సామాగ్రి ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ లాల్, దుమంతి రామకృష్ణ, మొయిరి రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మన్యం బందు ను జయప్రదం చేయండి

### ఆదివాసి గిరిజన సంఘం పిలుపు

**ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి:** మండల కేంద్రంలోనీ ఆదివాసి గిరిజన సంఘం కార్యాలయం వద్ద శనివారం మండల కార్యదర్శి కొర్ర నర్సయ్య అధ్యక్షతన అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొర్ర త్రినాథ్, సిపిఎం పార్టీకి చెందిన మండలం వైస్ ఎంపీపీ పాటు బోయి సత్యనారాయణ లు హాజరయ్యారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ బద్ధంగా పదవిలో ఉన్న రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 1/70 చట్టం సవరణ చేయాలని వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ స్పీకర్ ఉద్దేశ పూర్వకంగా మాట్లాడిన వ్యాఖ్యాలను వెనక్కి తీసుకొని ఆదివాసులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రాంతంలో టూరిజం అభివృద్ధి కోసం హెూటల్లు, రెస్టారెంట్లు , పార్కులకు వ్యవస్థ గా మార్చి 1/70 చట్టాన్ని తూట్లు పొడిచే విధంగా వ్యాఖ్యలు సరికాదు అంటూ హెచ్చరించారు. ఆదివాసులకు తీవ్ర ద్రోహం చేయటమే షెడ్యూల్ ఏరియాలో టూరిజం అభివృద్ధి చట్టం సవరణ చేయాలని అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు వ్యక్తిగతమా? ప్రభుత్వ విధానామా? స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 11 12 తేదీల్లో రాష్ట్ర మన్యం బంద్ జయప్రదం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షుడు పిలుపునిస్తూ మండల కేంద్రంలో నిర్వాసిస్తున్నవారపు సంతల్లో ప్రజలకు ప్రచారాన్ని చేపట్టారు. 1/70 చట్టం పట్టిష్టంగా అమలు చేయాలని, పీసా చట్టం సంపూర్ణంగా అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నికోరారు. 2000 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఉన్నప్పుడు పాడేరు ఏజెన్సీలోని చింతపల్లి ప్రాంతం జర్రెల లో 515 మిలియన్ టన్నుల బాక్సైట్ నిక్షేపాల తవ్వకాలను దుబాయ్ కంపెనీకి ఒప్పందం




చేసుకొని గిరిజన సలహా మండలిలో 1/ 70 చట్టం సవారించడానికి పూనుకున్నారన్నారు.గిరిజన ప్రాంతం పాడేరు, అరుకు ,చింతపల్లి ,జిలుగుమిల్లి ,రంపచోడవరం , పార్వతిపురం, కేంద్రాల్లో 1/ 70 చట్టం ముల్లంగించి పెద్దపెద్ద లాడ్జిలు భవనాలు షాపింగ్ కాంప్లెక్స్ వినాబిల పేర్లతో నిర్మిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఖండించారు. పీసా చట్టం ని ఉల్లంఘించి , 1/70 చట్టాన్ని తుంగలో తొక్కుతూ హైడ్రోప్లవర్ ప్రాజెక్టుల నిర్మాణాలకు సంకేతాలుజరుగుతున్నాయన్నారు.ఏజెన్సీలో నూరు శాతం ఉద్యోగ , ఉపాధి నియామక చట్టం చేయాలని, గిరిజన ప్రాంతం ఐటిడీఏలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మన్యం బంద్ పిలుపును జయప్రదం చేయాలని వారపు సంతల్లో వచ్చిన ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం సీనియర్ నేత సోలగం గాసిరం దొర, గల్లెల నారాయణ, వంతాల లైకోన్, జీనబందు, నారాయణ, ఆదివాసి గిరిజన మహిళా సంఘం మండల అధ్యక్షురాలు ఈశ్వరి, కార్యదర్శి విజయ,గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# గ్రామీణ ప్రాంత విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి...

## విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ డీప్ టెక్నాలజీ పై అవగాహన ఉండాలి

## సింగరాయకొండ గీతం విద్యాసంస్థ చొరవ అభినందనీయం..






**రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ ( సత్య):** రోజు రోజుకు దేశంలో అభివృద్ధి చెందుతున్న శాస్త్ర సాంకేతిక రంగాలలో వస్తున్న అభివృద్ధి కొత్త కొత్త ఆవిష్కరణల గురించి గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ ( సత్య) పిలుపు ఇచ్చారు. శనివారం కొండపి నియోజకవర్గం సింగరాయకొండ గీతం విద్యా సంస్థల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గీతం విద్యా సంస్థల అధినేత జి.లక్ష్మణ రావు అధ్యక్షత వహించి నిర్వహించారు. ఈ సందర్భంగా మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో శాస్త్ర సాంకేతిక వైజ్ఞానిక పరిశోధనల రంగంలో అభివృద్ధి చెందుతున్న విజ్ఞానాన్ని కొత్త కొత్త పరిశోధనలు ఆవిష్కరణలు గురించి పాఠశాల స్థాయినుంచి అవగాహన కలిగి ఉండాలని పిలుపు ఇచ్చారు. ఎన్ డి ఎ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకునేందుకు ప్రత్యేకంగా రాష్ట్రం లో ముఖ్యమంత్రి విజన్ 2020 తరహాలో 2047 కి శ్రీకారం చుట్టారని దాన్ని గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు అందిపుచ్చు కునేవిధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని పిలుపు ఇచ్చారు. ప్రత్యేకించి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డీప్ టెక్నాలజీ, విజన్ 2047 దిశగా ముందుకు సాగుతున్న ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు అందిపుచ్చు కుని ఆధునిక సమాజ నిర్మాణానికి ఆవిష్కరణలకు తోడ్పడాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతం లో విద్యార్థులకు రోబో టెక్, డీప్ టెక్నాలజీ ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సింగరాయకొండ గీతం విద్యా సంస్థల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా గీతం విద్యాసంస్థల చైర్మన్ లక్ష్మణ రావు మాట్లాడుతూ కొంత కాలంగా ప్రత్యేకించి గ్రామీణ విద్యార్థులు కార్పొరేట్ విద్యార్దులకు తీసిపోరని వారిలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించి యువ శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు పునాదులు వేయడం జరుగుతుందని దీన్ని విద్యార్థులు అందిపుచ్చు కోవాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనలను సత్య నారాయణ, సింగరాయకొండ సిఐ చావా హజరత్తయ్య, సంస్థ చైర్మన్ లక్ష్మణ రావు పరిశీలించి విద్యార్థులను ఆయా ఆవిష్కరణల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గీతం విద్యా సంస్థల సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో వికసించిన కమలం: పిక్కి నాగేంద్ర



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి:** ఢిల్లీ రాష్ట్రంలో జరిగిన సాధరణ ఎన్నికలలో కమలం వికసించిందని బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిందని. ఢిల్లీ ఓటర్లు దేశ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆలోచన చేశారన్నారు. చెడును వదిలి మంచికి మద్దతి ఇచ్చారు. ఢిల్లీ రాష్ట్రాన్ని అవినీతిమయం చేసిన కెజ్రీవాల్ పాలనను ప్రజలు అంతం చేసారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వములో ఢిల్లీ రాష్ట్రంకి మంచి జరుగుతుందని అక్కడి ప్రజలు నమ్మారు, అందుకునే ప్రజలు బిజెపి కి పట్టం కట్టారు. ఢిల్లీ రాష్ట్ర సంపూర్ణ అభివృద్ధి బిజెపి పాలనలో తప్పకుండా జరుగుతుంది. ఈ ఎన్నికలలో కష్టపడి పని చేసి బిజెపి విజయం కోసం కృషి చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.



# తాళం వేసిన ఇంట్లో దొంగతనం

**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 8:** చొప్పదండి పట్టణంలోని విజయనగరం కాలనీకి చెందిన సామల తిరుపతి వారి అత్తమ్మ హుస్నాబాద్ లో చనిపోగ ఇంటికి తాళం వేసి హుస్నాబాద్ వెళ్ళారు. తరువాత తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి కాంపౌండ్ వాల్ గేటు వేసిన తాళం అలానే ఉంది. ఇంటి తలుపుల తాళం పగలగొట్టి ఉంది. అనుమానం తో లోపలికి వెళ్లి చూడగా హాలులో, బెడ్‌రూమ్‌లో సామాన్లు చిందరవందరగా పడి ఉంది, బెడ్ రూమ్ లో ఉన్నా బీరువాలో గల బంగారు బ్రాస్లేట్, ఉంగరం, రెండు జతల వెండి పట్ట గోలుసులు, కొంత నగదు మొత్తమ్ విలువ రూ:96000/- వేలు దొంగలించినట్లు సామల తిరుపతి పిర్యాదు మేరకు చొప్పదండి ఎస్ ఐ గొల్లపల్లి అనూష కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తేలిపారు. ఎవరైన ఇల్లు వదిలి వేరే ఊరికి వెళ్ళవలసి వస్తే పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి వెళ్లగలరు దీని ద్వారా పోలీసులు ఆ ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు కాకుండా చూడబడును ఆమె తెలిపారు.

# ఎలాంటి పరిమిషన్ లు లేకుండా ఇసుక రవాణా

## ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్న బోయినిపల్లి పోలీస్

బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 08): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లోకి ఎలాంటి పరిమిషన్ లేకుండా వేములవాడకు చెందిన సుల్తాన్ ఈశ్వర్, తండ్రి పేరు సత్తయ్య, అనే వ్యక్తి ట్రాక్టర్ నెంబర్ %ం 15-జూా%-3121 గల ట్రాక్టర్ తో, ట్రాలీ నెంబర్ %ూా 02 ఖదీ% 3948 గల ట్రాక్టర్ తో వేములవాడ మండల పరిధిలో ఇసుక రవాణా చేయడానికి పర్మిషన్ తీసుకొని పర్మిషన్ టైం దాటిన తర్వాత ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను బోయినిపల్లి మండల పరిధిలోని అనంతపల్లికి ఇసుక రవాణా చేస్తుండగా ముందస్తు సమాచారం అందడం తో ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగింది.వేములవాడ మండల పరిధిలో ఇసుక రవాణాకు పర్మిషన్ తీసుకొని పర్మిషన్ టైం అయిపోయిన తర్వాత అక్రమంగా బోయినిపల్లి మండలం అనంత పల్లి గ్రామానికి ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్ డ్రైవర్ సుల్తాన్, ఈశ్వర్, పై మరియు ట్రాక్టర్ ఓనర్ మొగిలి సాయి, లపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.

# ఉమామహేశ్వరి దేవి దర్శనానికి పోటెత్తిన భక్తులు





దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండల కేంద్రమైన దేవరాపల్లికి ఇలవేల్పు శ్రీ ఉమా మహేశ్వరి దేవితల్లి కళ్యాణోత్సవాలు శనివారం ఘనంగాప్రారం భమయ్యాయి. భీష్మ ఏకాదశి పర్వదినానప్రారంభమైన ఈ ఉత్సవాలు బుధవారంతోముగుస్తాయి. శనివారం వేకువజాము 4 గంటల నుంచిఅమ్మవారిని దర్శించుకోవడానికి ఆలయానికి భక్తులుపోటెత్తారు. ఈ సందర్భంగా అర్చకుల ప్రత్యేక పూజలునిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** దేవరాపల్లిలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం శనివారం ఘనంగా జరిగింది. పురోహితులు నాగేశ్వర్రావు శర్మ, చైతన్యల వేద మంత్రోచ్ఛరణల మధ్య కమనీయంగా జరిగిన ఈ వేడుకను చూసిన భక్తులు పరవశించిపోయారు. కళ్యాణానికి ముందు ఆలయంలో ప్రత్యేకఅలంకరణలో కొలువుతీరిన స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. స్వామి వారి కళ్యాణం సందర్భంగా ప్రసాద వితరణ జరిగింది. ఆలయ ధర్మకర్త తరుపున మాడుగులకు చెందిన జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షుడు శ్రీనాథు శ్రీనువాసరావు, పరమేశ్వరీ దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. స్వామి వారి కళ్యాణంలో పలు గ్రామాల నుంచి వచ్చిన దంపతులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి 50 వార్షికోత్సవం

**కొవ్వూరు అస్త్రం ప్రతినిది:** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు గ్రామంలో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి గుడి ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో 50 వార్షికోత్సవ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీరబ్రహ్మేంద్రస్వామి ఎనిమిదో తరం ముని మనవడు వీరభద్ర స్వామి హాజరయ్యారు. వీర భద్ర స్వామి దంపతులు చే విశేష పూజలు, కుంభాభిషేకం, హెూమం నిర్వహించారు. శ్రీ గోవిందంమంభ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహెూత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ప్రజల అస్త్రం

ఆదివారం
9-2-2025



## బాలిక ప్రసవంపై మొదలైన విచారణ

**బాధ్యునిపై కేసు నమోదు**

**విచారణ చేపట్టిన మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి**

**చీడికాడ అస్త్రం ప్రతినిధి:** విద్యాభ్యాసం చేస్తున్న బాలిక గర్భం దాల్చి కేజీహెచ్ లో ప్రసవించిన సంఘటనపై అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి శ్రీనివాస్ విచారణ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.విశాఖ జిల్లా భీమిలిలో చదువుతున్న అనకాపల్లి జిల్లా చీడికాడ మండలానికి చెందిన ఓ బాలిక గర్భం దాల్చి విశాఖ కేజీహెచ్లో ప్రసవించిన సంగతి విదితమే. దీనిపై భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి చీడికాడ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఈ ఘటనపై చీడికాడ పోలీసు స్టేషన్ ఎస్ఐ బి సతీష్ కేసుపై ప్రాథమిక విచారణ చేపట్టి నివేదికను పోలీస్ ఉన్నతాధికారులకు అందజేశారు. దీంతో స్పందించిన పోలీస్ యంత్రాంగం ఈ సంఘటనపై దృష్టి సారించింది. అందులో భాగంగా అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి శ్రీనివాస్ శనివారం చీడికాడ పోలీస్ స్టేషన్కు వచ్చి సంఘటనకు బాధ్యుడైన నిందితుడు పిన బోయిన ఈశ్వర్ పై కేసు నమోదు చేసి నిందితుడి ఇంటిని, బాధితురాలు నివాస స్థలాన్ని పరిశీలించారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నామని డిఎస్పీ తెలిపారు.

## అనుమతులు లేకుండా పశువులను వధించడం నేరం..

**సిఐ ఎస్ శ్రీనివాసరావు**



**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** పట్టణంలోని కంటోన్మెంటు కలెక్టర్ ఆఫీస్ ఏరియాలో పసుమాంసంను అమ్మే వ్యాపారస్తులతో సిఐ ఎస్ శ్రీనివాసరావు శనివారం సమావేశం నిర్వహించారు. ట్రేడ్ లైసెన్సు, పర్మిషన్స్ ఉన్నవారు మాత్రమే పసు మాంసమును విక్రయించాలని అనుమతులు లేకుండా పశువులను వధించడం, రవాణా చేయడం చట్ట ప్రకారం నేరమని సిఐ తెలిపారు. చట్ట వ్యతిరేకంగా పశువుల వధించడం, రవాణా చేసినట్లయితే వారి పైన క్రూఎల్టీ ఎగైనెస్ట్ ఏనిమల్ యాక్ట్, ప్రెవేన్షన్ కౌ స్లాటరింగ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయబడుతుందని, షీట్స్ ఓపెన్ చేసి నిఘా ఉంచడం కూడా జరుగుతుందని హెచ్చరించారు.

## సింగరాయకొండ బైపాస్ వద్ద రోడ్డు ప్రమాదం

**బైక్‌ను ఢీకొన్న మున్సిపల్ ఆఫీసర్ కారు, బైకర్ మృతి**



**సింగరాయకొండ: అస్త్రం న్యూస్ :** సింగరాయకొండ కనుమల్ల బైపాస్ ఆంజనేయ స్వామి విగ్రహం సమీపంలో ఒంగోలు నుంచి కావలి వైపు వెళ్తున్న బైకుని గుంటూరు మున్సిపల్ ఆఫీసర్‌కు చెందిన కారు వెనుక నుండి ఢీకొనడంతో, బైక్ నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.మృతుడు వావిలేటిపాడు కి చెందిన మిడసల మాల్యాద్రి గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. సింగరాయకొండ ఎస్ఐ బి. మహేంద్ర మాట్లాడుతూ, "ఓవర్ స్పీడే ప్రమాదానికి కారణం" అయ్యుంటుదని చెప్పారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హెల్మెట్ పెట్టుకొని ఉంటే మృతుడు బ్రతికే వారని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

## వాహనాలకు పొంచి ఉన్న ప్రమాదం



**దేవీపట్నం, అస్త్రం ప్రతినిధి:** రంపచోడవరం. మండలం. సుద్ధ గొమ్ము గ్రామ సమీపంలో. గోకవరం కు రంపచోడవరం. రోడ్డు పై చెట్టు పడి ప్రజలకు ఇబ్బందులు నెలకొన్నాయి.గోకవరం నుంచి రంపచోడవరం వెళ్లే ఆర్ అండ్ బి రహదారి సుద్ధ గొమ్ము గ్రామం మార్గ మధ్యలో చెట్టు పడిపోయి వెళ్లే వాహనాలకు అడ్డంగా ఉండడంతో అటు ఇటు వస్తున్న వాహనాలకు ఇబ్బందికరంగా మారింది. ఈ రహదారి మీదగా రంపచోడవరం మారేడుమిల్లి కూనవరం భద్రాచలం నిత్యం వాహనాలు వేల సంఖ్యలో ప్రయాణాలు సాగిస్తుంటాయి. ఈ సమస్యను గుర్తించి ఆ చెట్టును ఆ రహదారి మధ్య నుంచి తీయాలని పలువురు వాహనదారులు కోరుచున్నారు.




# కూటమి అభ్యర్థిని గెలిపించండి

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** ఉభయగోదావరి జిల్లాల పట్టుభద్ర ల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయాన్ని ఆకాంక్షిస్తూ కొవ్వూరు నియోజవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు. కొవ్వూరు పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఉద్యోగులను కలిసి కరపత్రం అందించి మొదట ప్రాధాన్యత ఓటు కూటమి అభ్యర్థికి వేయాలని కోరారు.కుమారదేవం లో పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం చూసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం పరిశీలకులు గొర్రెల శ్రీధర్ ఎమ్మెల్సీ పరిశీలకులు కోట్ని బాలాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని, సీనియర్ తెలుగుదేశం నాయకులు సూర్యదేవర రంజిత్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పీఎం ఆదర్శ గ్రామ్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.20 లక్షలు రూ. 50 లక్షలకు పెంచాలి

**పీఎం ఏజేఏవై కింద మంజూరైన సంక్షేమ వసతి గృహాలకు త్వరితగతిన నిధులు విడుదల చేయాలి**

**డిల్లీలో పీఎంఏజేఏవై పథకంపై జరిగిన సమన్వయ సమావేశంలో కేంద్రాన్ని కోరిన మంత్రి డోలా బాల వీరాంజ నేయస్వామి**



**ఒంగోలు :అస్త్రం న్యూస్ :** భారతదేశంలోని షెడ్యూల్డ్ సామాజిక వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తీసుకువచ్చిన ప్రధానమంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ్ యోజనకు సంబంధించి ఢిల్లీలో శనివారం నాడు జరిగిన సమన్వయ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి హాజరయ్యారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ..... ప్రస్తుతం పీఎం ఆదర్శ గ్రామ్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.20 లక్షలు రూ. 50 లక్షలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీనితోపాటు ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన శాఖ సంబంధమైన నిధులు విడుదల చేయాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం షెడ్యూల్ వర్గాల ప్రజలకు సంక్షేమం అందించే దిశగా ముందుకు వెళ్తుందని ఈ సమావేశంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. పీఎం ఏజేఏవై కింద మంజూరైన సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు త్వరితగతిన నిధులు కూడా విడుదల చేయాలని ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కేంద్రాన్ని కోరారు. ఆయన విజ్ఞప్తికి కేంద్రమంత్రి వీరేంద్ర కుమార్ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి తెలిపారు.

## పామూరు గ్రామంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ అఖండ విజయం సాధించినందుకు విజయోత్సవ కార్యక్రమం





పామూరు గ్రామంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ అఖండ విజయం సాధించినందుకు విజయోత్సవ కార్యక్రమం మండల బిజెపి అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను అధ్యక్షతన సాయంత్రం 5:00 గంటలకుమమ్మీ డాడీ సెంటర్ లో జరిగినది. ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా కనిగిరి బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య పాల్గొని ఢిల్లీ గెలుపుతో విజయోత్సవ సంబరాలు.. బాణసంచా కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ, ఆనందోత్సాహాలను బిజెపి శ్రేణులు టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్న కార్యక్రమంలో రమణయ్య మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో అక్కడ ప్రజలు అద్భుతమైన తీర్పునిచ్చారని, రాహుల్ గాంధీ, అరవింద్ కేజ్రీవాల్ హామీలను ప్రజలు నమ్మలేదని ఆప్ మరియు కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో తాజా ఫలితాలను బట్టి అర్థమవుతోందన్నారు. ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో విజయం సాధించడం హర్షనీయం అని కాంగ్రెస్ మరియు ఆప్ ఎన్ని రకాలుగా ప్రచారాలు చేసిన ప్రజలు వారిని తిరస్కరించి డబుల్ ఇంజన్ సర్కార్ కావాలనుకున్నారని, గత పార్లమెంట్ ఎన్నికల్లోను ఢిల్లీ ప్రజలు బిజెపి కి పూర్తి మద్దతుని ఇచ్చారని గుర్తు చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. గత 27 సంవత్సరాల తర్వాత భారతీయ జనతా పార్టీకి ఇంత పెద్ద విజయాన్ని అందించిన ఢిల్లీ ప్రజలకు మరియు బిజెపి నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలియశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు దర్శి ఏడుకొండలు, టీడీపీ నాయకులు నర్సింగు సాంబశివరావు,పిడుగు శ్రీను, వాయినేని రాఘవ, ఉప్పలపాటి హరిబాబు, అమీర్, పాలపర్తి రమణయ్య,బీజేపీ నేతలు సుబ్బారావు,సుబ్బయ్య,విజయ్ కుమార్ చారి, హజరత్, అరవింద్, పందిటి శ్రీను,జనసేన నాయకులు రామిశెట్టి సునీల్, జి సునీల్, మీనిగ శ్రీను, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపులను తలపిస్తున్న అక్రమ బెల్ట్ షాపులు

**బెల్ట్ షాపుల్లో బహిరంగనే థమ్సప్ కేసుల్లో పెట్టి అక్రమ మద్యం అమ్మకాలు.**





**దేవీపట్నం, అస్త్రం ప్రతినిధి:** బెల్ట్ షాపులు ఎక్కడ నిర్వహించిన ఆ షాపు లైసెన్సు రద్దు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాఖ అధికారులతో స్పష్టంగా చెప్పినప్పటికీ ఆ ఆదేశాలను ఎక్స్ఛేంజి శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తపరిచారు.మరోవైపు బెల్టు షాపులు నిర్వాహకులు షాపు వద్దకు వచ్చి ద్విచక్ర వాహనాల, ఆటోలలో రోజుకు లక్షల రూపాయలు ఖరీదు చేసుకుని అధిక రేట్లకు అమ్ముతున్నారు. ఈ బెల్ట్ షాపులు నిర్వహించిన వ్యక్తులు ఎక్స్ఛేంజ్ శాఖ అధికారులకు నెలనెలా వీళ్లు కూడా మామూలు అందుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రంపచోడవరం కూడలిలో వైన్ షాపులు ద్వారా గ్రామాల్లో, పల్లెల్లో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే దర్శనమిస్తున్నాయి.మరోవైపు ఆదివారం,మంగళవారం ప్రసిద్ధి పుణ్యక్షేత్రం సీతపల్లి బాపనమ్మ తల్లి అమ్మవారు టెంపుల్ వద్దకు వచ్చిన భక్తులకు ఎదురెదురుగా బెల్ట్ షాపులతో మద్యం తీర్థమే కనబడుచున్నాయి.మరోవైపు ఐ పోలవరం ప్రసిద్ధి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం కాలవల వద్ద పర్యాటకులు సందడి ఎక్కువ జరిగినప్పటికీ అదే వాగు వద్ద చిదిగిపోయిన వైన్ షాపు బాటిల్ పెంకులు అక్కడే దర్శనమిస్తున్నాయి. మరోవైపు క్వార్టర్ మీద 30 రూపాయల నుంచి 50 రూపాయలు వరకు మందు ప్రియుల వద్ద బెల్టు షాపుల్లో అదనంగా తీసుకుంటున్నారని మద్యం ప్రియులే చెబుతున్నారు. ఆ ప్రభుత్వం అలా చేస్తే ఈ ప్రభుత్వం ఇలా చేస్తుంది ఏమిటి అని మండిపడుతున్నారు.శాఖ అధికారులకు నెలనెలా భారీగా ముడుపులు ముడతన్నాయని ఆ కారణం చేత ముఖ్యమంత్రి ఆదేశాలను పక్కన పెట్టారని తెలుస్తుంది. దీనిపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారు వేచి చూడాల్సి ఉంది.

# 26 సం.ల తరువాత ఢిల్లీ పీఠాన్ని దక్కించుకున్న బీజేపీ..

**ధన్యవాదములు తెలిపిన ఎస్వీఎల్ఎన్ రాజు.**



**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** ఢిల్లీ లోని మొత్తం 70 స్థానాలకు గాను, 50 స్థానాలలో దూసుకుపోతున్న కాషాయ జెండా ఢిల్లీ గడ్డపై విజయ ఢంకా మోగించిందని చీపురుపల్లి నియోజకవర్గం బీజేపీ పార్టీ ఇంచార్జి ఎస్వీఎల్ఎన్ రాజు శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26 సంవత్సరాల తర్వాత ఢిల్లీ పీఠాన్ని దక్కించుకున్న భారతీయ జనతా పార్టీకి, ఢిల్లీ ప్రజలకు ఎస్వీఎల్ఎన్ రాజు, మండల ప్రెసిడెంట్ లు ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్



**దేవీపట్నం. ఫిబ్రవరి 8 వస్త్రం ప్రతినిధి:** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రంపచోడవరం మండలం, పెద గెద్దాడ ఎన్డీయే కూటమి పార్టీల శ్రేణులతో గ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఓటర్ల ఇంటింటికి వెళ్లి కూటమి ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించమని కోరడమైనది.ఈ కార్యక్రమంలో రంపచోడవరం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అనంత మోహన్, సలాది, అడబాల బాపిరాజు,బాపిరాజు, సిద్దా వెంకన్న,ముర్ల అన్నారం, తీగల రాజారావు, అన్నిక అప్పారావు, కడబాల సూరిబాబు, తీరందాసు వీరబాబు, పత్రి బాలు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కే రవిబాబు, అన్నిక గంగరాజు, ఎన్ మణికంఠ, సిహెచ్ చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భయపెట్టే భవానీ వార్డ్

గాయత్రి గుప్తా, గణేష్‌రెడ్డి, పూజా కేంద్రే, సాయి సతీష్, జబర్దస్త్ అప్పారావు, ఈశ్వర్‌బాబు ధూళిపూడి ప్రధాన పాత్రలు పోషించిన చిత్రం 'భవానీ వార్డ్ 1997'. జీడీ నరసింహా స్వీయ దర్శకత్వంలో చంద్రకాంత్ సోలంకితో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నెల 7న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి చిత్రబృందానికి శు భాకాంక్షలు అందించారు.హారర్ చిత్రాలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ సినిమా బాగా నచ్చుతుందని దర్శకుడు తెలిపారు. ఈ సినిమాలో నటించడం పట్ల నటీనటులందరూ ఆనందం వెలిబుచ్చారు. ఉత్కంఠను రేకెత్తించే ఈ సినిమాలో ప్రతి ఫ్రేమ్ కొత్తగా ఉంటుందని కెమెరామెన్ అరవింద్ తెలిపారు. హారర్ చిత్రాలకు ఆర్ఆర్ ఇవ్వడం కత్తిమీద సాము లాంటిదని, ఈ సినిమాకు అద్భుతమైన ఆర్ఆర్ కుదిరిందని మ్యూజిక్ డైరెక్టర్ నిస్సి జస్టిస్ చెప్పారు.



# కొంపముంచుతున్న ఏఐ
# మాధవన్‌కు అనుష్క ఫోన్



వాడకం విరివిగా పెరిగిన క్రమంలో ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోవడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే పలువురు నేరగాళ్ల తమ కార్యక్రమాలను చకచకా చేసుకుంటూ పోతున్నారు. మరోవైపు సినీ, క్రికెట్ తారల అభిమానులు కూడా తమకు నచ్చిన విధంగా వీడియోలను క్రియేట్ చేస్తున్నారు. దీంతో సాధారణ ప్రజలే కాదు, బడా సెలబ్రిటీలు కూడా ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోలేకపోతున్నారు. తాజాగా నటుడు మాధవన్ తనకు ఎదురైనా అనుభవాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. మాధవన్ మాట్లాడుతూ.. 'ఏఐ వల్ల నేను కూడా మోసపోయాను. గతంలో సోషల్‌మీడియాలో నేనొక వీడియో చూశాను. ఫుట్‌బాల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో... మన క్రికెటర్ కోహ్లీని ప్రశంసలతో ముంచెత్తున్న వీడియో అది. కోహ్లీ అంటే తనకెంత ఇష్టమో.. ఆయన నాయకత్వ లక్షణాలను పొగుడుతూ రొనాల్డో మాట్లాడారు. అది నాకెంతో నచ్చింది. వెంటనే దానిని షేర్ చేయాలనిపించి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నా. కొంతసేపటికి అనుష్క శర్మ నుండి నాకు మెసేజ్ వచ్చింది. అది రియల్ వీడియో కాదని.. ఫేక్ అని.. ఏఐతో దానిని సృష్టించారని ఆమె తెలిపింది. ఆ నిమిషం నాకు కాస్త ఇబ్బందిగా అనిపించింది. టెక్నాలజీ గురించి అవగాహన ఉన్న నేను కూడా ఏఐ వీడియోను గుర్తించలేకపోయాను. కాబట్టి టెక్నాలజీ వల్ల కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అర్థమైంది. సోషల్‌మీడియాలో వచ్చే ఏదైనా సందేశాన్ని షేర్ చేయాలంటే అది నిజమేనా? కాదా? అని చెక్ చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. అలాగే ఆయన తన సినిమా అనుభవాల గురించి మాట్లాడుతూ.. "మరికొన్ని గంటల్లో నా సినిమా ప్రేక్షకుల ముందుకురానుందంటే భయాందోళనకు గురవుతాను. నిజం చెప్పాలంటే నా కెరీర్‌లో రెండే క్షణాలు తెగేంత ఉత్కంఠ కలిగిస్తాయి. సినిమా షూట్‌లో మొదటి రోజు భయం వేస్తుంది. అలాగే సినిమా విడుదల మొదటి రోజు అలాంటి ఆందోళనే ఉంటుంది. రిలీజ్ రోజు ప్రజల అభిప్రాయాలు బయటకు వస్తాయి. ఆశించిన స్థాయిలో లేకపోతే 'నీ గేమ్ ఓవర్' అని అంటారేమోనని భయపడతాను. ఇలాంటి పరిశ్రమలో 25 ఏళ్లుగా కొనసాగతం సులభం కాదు. కొందరు హీరోలు 25 నెలల్లోనే అవకాశాలు కోల్పోతారు. ఈ విషయంలో నేను అదృష్టవంతుడిని. నన్ను ఎంతో మంది ప్రేక్షకులు ఇప్పటికీ ఆదరిస్తున్నారు. వారందరికీ కృతజ్ఞతలు.

# పెళ్లైన రెండు నెలలకే భర్తకు కీర్తిసురేష్ షాక్



హీరోయిన్ కీర్తి సురేష్ పెళ్లి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 12న అతి కొద్దిమంది సమక్షంలో కీర్తి సురేష్ వివాహం జరిగింది.తన ప్రియుడు ఆంటోనినే కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. తన 15 ఏళ్ల ప్రేమను పరిచయం చేస్తూ మహానటి కీర్తి సురేష్ సర్ ప్రైజ్ ఇచ్చింది. కాలేజ్ డేస్ నుంచే లవ్ స్టోరీ నడిపించిన కీర్తి తాను సినిమాల్లోకి వచ్చి స్టార్ హీరోయిన్ అయినా కూడా ఆ ప్రేమను కొనసాగించింది. తమ ప్రేమను పెళ్లిగా మార్చుకుంది కీర్తి సురేష్. కొద్ది రోజుల క్రితమే తన ప్రేమికుడు ఆంటోనితో కీర్తి తన లవ్ కన్ఫర్మ్ చేసింది. మొత్తానికి గోవాలో డిసెంబర్ 12న ప్రేమించిన ప్రియుడుని కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. డిసెంబర్ 11-12 తేదీల్లో గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరిగింది. పెళ్లికి సంబంధించిన పనులన్నీ కీర్తి సురేష్ దగ్గరుండి చూసుకుంది.మొదట హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్న కీర్తి సురేష్, తర్వాత తన భర్త ఆంటోని సంప్రదాయం క్రిస్టియన్ మ్యారేజ్ చేసుకుంది. ఈ సందర్భంగా కీర్తి సురేష్ భర్తకు లిప్‌లాక్ ఇచ్చింది. ఇక పెళ్లి తతంగం ముగియగానే కీర్తి సురేష్ తిరిగి తన సినిమా షూటింగ్‌ల్లో పాల్గొంటుంది. ఈ ఏడాది కీర్తి బాలీవుడ్‌లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే.బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్‌తో కలిసి బేబీ జాన్ అనే సినిమాలో నటించింది. అయితే గతేడాది చివర్లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌గా నిలిచింది. దీంతో కీర్తి సురేశ్‌కు నిరాశ తప్పలేదు. అయితే పెళ్లి తర్వాత కొన్నాళ్లు తాళిబొట్టుతో కనిపించింది కీర్తి సురేష్. మోడ్రన్ డ్రెస్‌లో కనిపించిన కీర్తి తన తాళిబొట్టును ప్రదర్శించేందుకు ఆసక్తిని కనబరిచింది.కీర్తి సురేష్ మోడ్రన్ అమ్మాయే అయినా ఇలా తాళిబొట్టును గౌరవించడాన్ని చాలామంది ప్రశంసించారు.అయితే ఇప్పుడు మెడలో తాళిబొట్టుతో కనిపించకుండా అమ్మడు దర్శనం ఇచ్చింది. ఈ మధ్య భర్తతో కలిసి చేసిన ఫొటోషూట్‌ను తన సోషల్ మీడియాలో కీర్తి సురేష్ షేర్ చేయడం జరిగింది. ఈ ఫొటోల్లో కీర్తి మెడలో తాళిబొట్టు లేకుండ కనిపించింది. దీంతో నెటిజన్లు ఆమెపై గట్టిగానే విమర్శలు గుప్పిస్తున్నారు. రెండు నెలలకే మెడలో తాళిబొట్టు బరువైందా అంటూ కీర్తి సురేష్‌ను నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

# త్వరలో ప్రేక్షకుల ముందుకు మంగళవారం-2

గ్లామర్ తార పాయల్ రాజ్ పుత్ లీడ్ రోల్‌లో నటించిన "మంగళవారం" సినిమా 2023లో విడుదలై సక్సెస్ సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు అజయ్ భూపతి 'మంగళవారం' సినిమాను రూపొందించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, అజ్మల్ అమీర్, రవీంద్ర విజయ్, కృష్ణ చైతన్య, అజయ్ ఘోష్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం-2కు రంగం సిద్ధం చేశారు మేకర్స్. డైరెక్టర్ అజయ్ భూపతి ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ ని పూర్తి చేశారట. త్వరలోనే పట్టాలెక్కించనున్నారట. అయితే ఈ సినిమా 'మంగళవారం' సినిమాకి సీక్వెల్ కాదట ప్రీక్వెల్ అని తెలుస్తోంది. ఈ సినిమా బజ్ ని దృష్టిలో పెట్టుకొని ఓ బాలీవుడ్ నిర్మాణ సంస్థ కూడా మేకింగ్ లో భాగస్వామ్యం అయ్యిందట.సినిమా థియేటర్లు ఇక మంగళవారం కథ విషయానికొస్తే.. మహాలక్ష్మీపురంలో మంగళవారం రోజు ఇద్దరు ఇద్దరు ప్రాణాలు కోల్పోతూ వుంటారు. అలా పోయినవాళ్ల గురించి ఆ ఊరి గోడ మీద వాళ్ళకి అక్రమ సంబంధాలు ఉన్నాయని ఎవరో రాస్తూ వుంటారు, అందుకే వాళ్ళు ఆత్మహత్య చేసుకుంటున్నారని గ్రామ ప్రజలు కూడా నమ్ముతూ వుంటారు. కానీ ఆ ఊరికి కొత్తగా వచ్చిన ఎస్సై (నందితా శ్వేత) మాత్రం అవి ఆత్మ హత్యలు అంటే నమ్మదు, అందుకని వాళ్ళకి పోస్ట్ మార్టం చేయించాలని అంటుంది. కానీ ఆ ఊరి జమీందారు ప్రకాశం జమీందారు ప్రకాశంబాబు (చైతన్య కృష్ణ) పోస్ట్ మార్టంకి ఒప్పుకోడు. రెండో సారి ఇద్దరూ చనిపోయినప్పుడు ఎస్.ఐ ఆ శవాలని పోస్ట్ మార్టంకి పంపిస్తుంది, ఆ రిపోర్ట్ కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. ఇదిలా ఉండగా ఆ ఊరి ప్రజలు జట్లు జట్లుగా చీలిపోయి ఎవరు ఇలా గోడమీద రాస్తున్నారు, ఎవరు హత్యలు చేయిస్తున్నారో తెలుసుకుందామని రాత్రిపూట గస్తీ తిరుగుతూ వుంటారు. ఇంతకూ ఆ గోడ మీద రాస్తున్నది ఎవరు? ఎందుకు మంగళవారమే ఆ హత్యలు జరుగుతున్నాయి? ఆ ఊరి నుండి వెలివేయబడిన శైలూ (పాయల్ రాజపుత్) కి ఈ హత్యలకు సంబంధం ఏమైనా ఉందా? జమీందారు దేవుడిని నమ్మడు, కానీ అతని భార్య (దివ్యా పిళ్ళై) ఆ వూర్లో అమ్మవారి జాతరకు అయ్యే ఖర్చు ఇస్తూ ఉంటుంది, ఆమె పాత్ర ఏంటి? శైలు చిన్నప్పటి స్నేహితుడు రవి చనిపోయాడా, బతికున్నాడా? అసలు ఈ మిస్టరీ ఏంటి అనేది 'మంగళవారం' కథ.

